01ATP11F_01ATP11F.qxd 11-08-2025 PM 11:15 Page 1






అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

మంగళవారం 12 ఆగష్టు 2025 పేజీలు : 04


# దేశ ప్రజాస్వామ్యం పరిరక్షణ కోసం రాష్ట్రపతి కలుగజేసుకోవాలి..

## - మాజీ మంత్రి రఘువీరారెడ్డి.. - ఈసీఐ కు బిజెపి పార్టీకి తొత్తులుగా మారారు.

**మడకశిర టౌన్ ఆగస్టు 11 ప్రభాతవార్త.**

దేశ ప్రజాస్వామ్యం పరిరక్షణ కోసం రాష్ట్రపతి కలుగజేసుకోవాలని మాజీ మంత్రి రఘువీరారెడ్డి తెలిపారు. ఎలక్షన్ కమీషనర్ల నియమకంలో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిని తొలగించడం విడ్డురంగ ఉందన్నారు. ఎన్నికల తేదీలు ప్రకటించటం బీజేపి పార్టీ కోరిక మేరకు తేదీలు మార్చటం ఏంటి అని ప్రశ్నించారు. హర్యానాలో సీసీటీవీ ఫుటేజ్ అడిగితే రూల్ 93 ను సెంట్రల్ హోం మినిస్ట్రీ ద్వారా మార్చుకొని డేటా ఇవ్వకుండా పోవటం ఎంతవరకు సమంజసం ఉన్నారు. మహారాష్ట్రలో పార్లమెంటు అసెంబ్లీ ఎన్నికల మధ్యఅంతరం 4 నెలలు 5 సంవత్సరాలలో సుమారు 50,లక్షల ఓట్లు చేరిస్తే ఆ నాలుగు నెలల వ్యవధిలో 40లక్షల ఓట్లు చేర్చటం. 4 కు మించి డీవియేషన్ వుంటే సరిచేయ లన్నారు. అటువంటిది 8 కు మించి వున్నా సరి చేయక పోవటం ముఖ్యమైనది రాహుల్ గాంధీ నిన్న బెంగళూరు సెంట్రల్ లో మహాదేవపురా లో స్పష్టంగా ఆధారాలతో సహా రాహుల్ గాంధీ క్లుప్తంగా విషయాలు బయటపెట్టారన్నారు. ఇప్పుడు బీహార్ లో నిర్వహిస్తున్న ఎలక్షన్ లో 65 లక్షల ఓట్లు తీసివేస్తున్నారని తెలిపారు. తొలిగించిన ఓటర్ల జాబితా అడిగితే ఇవ్వటం కుదరదు అంటున్నారు. సుప్రీం కోర్టు చెప్పిన ఓటర్ ఐడి, రేషన్ కార్డు, ఆధార్ ను పరిగణలోకి తీసుకోక పోవటం బిజెపి పార్టీకి సరికాదన్నారు. భవిష్యత్తులో ఎలక్షన్ కమిషనర్ పూర్తిగా ప్రక్షాళన చేసి ఇది వెనువెంటనే ఉపక్రమించకపోతే ప్రజా ఉద్యమం గతంలో ఎన్నడూ లేనంతగా వెలువెత్తుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ డిజిటల్ ఓటర్ల జాబితా సీసీటీవీ ఫుటేజ్ అడుగుతుందని అవి ఇవ్వటానికి ఏమిటీ అభ్యంతరం? ప్రజాస్వామ్యం కాపాడటం కోసం రాహుల్ గాంధీ ఆధారాలతో మాట్లాడుతుంటే ఆయనకు నోటీసులు ఇచ్చి ఈసీఐ తన బాధ్యతల నుంచి తప్పుకొని వేధింపులకు దిగటం ఎంతవరకు పద్ధతి అన్నారు. నైతిక బాధ్యత వహించి కేంద్ర ప్రభుత్వం పదవి నుండి వైదొలగాలని డిమాండ్ చేశారు. దేశ ప్రజాస్వామ్యం పరిరక్షణ కోసం రాష్ట్రపతి కలుగజేసుకోవాలన్నారు. సుప్రీం కోర్టు ఇది సోమోటో గా తీసుకొని టైమ్ బౌండ్ గా ఎంక్వయిరీ చేయించాలి అని అన్నారు. రాహుల్ గాంధీ ను అరెస్టు చేయడం సరికాదన్నారు. రాహుల్ గాంధీ అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న సిడబ్ల్యుసి మెంబర్ రఘువీరారెడ్డి.

# ఆర్డీటి సేవలకు సహకరించాలని

# అమిత్ షాను కోరిన ఎంపీలు, ఎమ్మెల్యేలు

## - ఎఫ్ సి ఆర్ ఏ అనుమతులను ఇప్పించాలని వినతి - తగిన చర్యలు తీసుకుంటారని హామీ ఇచ్చిన కేంద్రమంత్రి అమిత్ షా



కేంద్ర హోం మంత్రి అమిత్‌షాను కలిసిన జిల్లా ఎమ్మెల్యేలు, ఎంపిలు, ఇతర కేంద్ర మంత్రులు

**అనంతపురం, ఆగస్టు 11 ప్రభాతవార్త బ్యూరో**

అనంతపురం కేంద్రంగా పనిచేస్తోన్న రూరల్ డెవలప్ మెంట్ ట్రస్టు (ఆర్.డి.టి)కు ఎఫ్.సి.ఆర్.ఎ పునరుద్ధరణ విషయంలో కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా జోక్యం చేసుకోవాలని తెలుగుదేశం ప్రజాప్రతినిధులు కోరారు. సుమారు ఐదున్నర దశాబ్దాల కాలంగా పేదలకు సేవలందిస్తున్న ఆర్డీటీ సంస్థకు విదేశీ విరాళాల సేకరణకు సత్వరం అనుమతులు మంజూరు చేయాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. సోమవారం మధ్యాహ్నం ఢిల్లీలో పార్లమెంట్ భవనంలో హోమ్ మంత్రి కార్యాలయంలో కేంద్ర మంత్రి కే.రామ్మోహన్ నాయుడు సారథ్యంలో పలువురు టిడిపి ఎంపీలు, ఉమ్మడి అనంతపురం జిల్లా ఎమ్మెల్యేలు అమిత్ షాను కలిసి వినతిపత్రం సమర్పించారు. అత్యంత దుర్భిక్ష ప్రాంతమైన అనంతపురం జిల్లా కేంద్రంగా దశాబ్దాల కాలంగా ఆర్డీటీ ప్రజలకు సేవలందిస్తున్న విషయాన్ని వారు హోంమంత్రికి వివరించారు. కులాలకు, మతాలకు అతీతంగా పేదరికమే ప్రామాణికంగా ఆర్డీటీ సేవలందిస్తున్న విషయాన్ని టిడిపి ప్రజా ప్రతినిధులు గుర్తు చేశారు. 2021 నుంచి ఆర్డీటీకి విదేశీ విరాళాల సేకరణ కార్యక్రమానికి విఘాతం కలిగిన విషయాన్ని వారు ఆయనకు తెలిపారు. అందుబాటులో ఉన్న ఆర్డీటీ విదేశీ విరాళాల వినియోగంపై కూడా ఆంక్షలు విధించడం ఆ సంస్థ కార్యకలాపాలు కొనసాగించుటకు అవరోధంగా మారిందన్నారు. కేంద్ర హోంమంత్రిత్వ శాఖ సూచన మేరకు ఎఫ్‌సిఆర్ఎ పునరుద్ధరణకు ఆర్డీటీ మిగతా 4 లో...

# దేశ ప్రధాని మోదీతో జిల్లా ఎంపీలు భేటీ





ప్రధాని మోదీతో జిల్లా ఎంపీలు

**అనంతపురం, ఆగస్టు 11 ప్రభాతవార్త బ్యూరో**

దేశ ప్రధాని నరేంద్ర మోడీని సోమవారం ఢిల్లీలో ఆంధ్రప్రదేశ్ చెందిన కేంద్ర మంత్రులు, ఎంపీలు కలిసి ఆపరేషన్ సింధూర్ విజయవంతం చేసినందుకు ప్రధానిని అభినందించారు. ఈ సందర్భంగా మరి అనంతపురం జిల్లాకు చెందిన ఎంపీలు బికె పార్థసారథి, అంబికా లక్ష్మినారాయణ కూడా కలిశారు. సందర్భంగా ఎంపీలు వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి ప్రధాన దృష్టికి తీసుకోవడంతో పాటు శాలువాలతో సన్మానించారు.

# ఆర్థిక భారమైనా ఇచ్చిన మాటకు కట్టుబడి ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం

## - మీడియా సమావేశంలో ఎమ్మెల్యే కందికుంట

**కదిరి, ఆగస్టు 11 ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వానికి ఆర్థిక భారం ఉన్నప్పటికీ ఎన్నికల ముందు ఇచ్చిన మాటకు కట్టుబడి ఈ నెల 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తున్నట్లు ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ పేర్కొన్నారు. సోమవారం ఆర్టిసి రీజనల్ చైర్మన్ పూల నాగరాజుతో కలిసి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ స్థానిక ఆర్టిసి బస్టాండ్‌ను పరిశీలించారు. ఆర్టిసి ఉద్యోగులతో, ప్రయాణికులతో వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మీడియాతో ఎమ్మెలే ఏయ కందికుంట వెంకటప్రసాద్ మాట్లాడుతూ.. సూపర్ సిక్స్ పథకంలో భాగంగా మహిళలకు ఆర్టిసి బస్సులో ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తున్న సందర్భంగా ఆ ఉద్యోగుల్లో ఆత్మస్థైర్యం నింపి ప్రయాణికులతో సత్సంబంధాలు ఉండే విధంగా ముందస్తుగా చైర్మన్‌తో కలిసి బస్టాండ్‌లో పర్యటించడం జరిగిందన్నారు. ఉచిత బస్సు ప్రయాణంతో మహిళలకు నూతన ఉత్సాహం వస్తుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తున్నారని మాజీ ముఖ్యమంత్రి జగన్ కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమాన్ని చూసి ఓర్వలేక కుట్ర రాజకీయాలకు తెరలేపారన్నారు. జగన్ మాట్లాడే ముందు ఒళ్లు దగ్గర పెట్టుకుని మాట్లాడాలని, వ్యతిరేఖ భావాలు కలిగి ప్రజలను మోసం చేయాలని చూస్తే సహించమన్నారు. జగన్‌అధికారంలో ఉన్నప్పుడు పరదాల చాటున తిరిగారని, రాష్ట్ర వ్యాప్తంగా అకాల వర్షాలు వచ్చి వరదలు వస్తే ఆకాశం నుంచి చూసిన జగన్ అధికారం కోల్పోయాక యగేసుకుని ప్రజల వద్దకు వెళ్తున్నారన్నారు. బాబు అధికారంలోకి వచ్చాక సకాలంలో వర్షాలు కురుస్తున్నాయన్నారు. ప్రభుత్వం చిత్తశుద్ధితో ఏదైనా పథకం అమలు చేస్తే 100 శాతం ఫలితాలు వచ్చేలా పథకాలు అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుకే దక్కిందన్నారు. స్థానిక ఆర్టిసి బస్టాండ్ ప్రాంగణంలో త్వరలోనే రైతు బజారు ఏర్పాటు చేస్తామని, దీంతో రైతులు మండి వ్యాపారులతో దళారులతో మోసపోకుండా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ మైనుద్దీన్, ఆర్టిసి ఉద్యోగులు పాల్గొన్నారు.



ఆర్టిసి బస్టాండ్‌ను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కందికుంట, ఆర్టిసి రీజనల్ చైర్మన్ పూల నాగరాజు

# ఫోక్సో కేసులో ముద్దాయికి యావ జ్జీవ కారాగార శిక్ష రూ 10,000 జరిమానా..

## సాక్ష్యమును తారుమారు చేసేందుకు ప్రయత్నించినందుకు మరో 5 సంవత్సరాలు జైలు శిక్ష 10,000 జరిమాన..

**శ్రీ సత్యసాయి జిల్లా, ఆగస్టు 11, ప్రభాతవార్త ప్రతినిధి**

హిందూపురం రూరల్ పరిధిలోని తూముకుంట గ్రామంలో ఓ 8 ఏళ్ల బాలికపై అత్యాచారం చేసి ఆపై హత్య చేసిన కేసులో ఒకరికి యావజ్జీవ కారాగార శిక్ష రూ.10000ల జరిమానా, బాలిక శవాన్ని పూడ్చి సాక్ష్యమును తారుమారు చేసేందుకు ప్రయత్నించినందుకు మరో 5 సంవత్సరాలు జైలు శిక్ష రూ.10,000ల జరిమానా విధిస్తూ అనంతపురం ఫోక్సో కేసుల స్పెషల్ కోర్టు జడ్జి చిన బాబు తీర్పు వెలువరించినట్లు జిల్లా ఎస్పీ వి.రత్న తెలియజేశారు. ఎస్పీ అందించిన మేరకు వివరాలు ఇలా ఉన్నాయి, హిందూపురం రూరల్ పరిధిలోని అప్ గ్రేడ్ పోలీసు స్టేషన్లో క్రైమ్ నంబర్: 172/2024 అండర్ సెక్షన్ 103,238,65( 2 ) 66 బి ఎన్ ఎస్ యాక్ట్ క్రింద, సెక్షన్ 5 ఆర్/డబ్ల్యూ 6 యాక్ట్ ఆఫ్ హిందూపురం రూరల్ పిఎస్ వైట్ సెక్షన్ నెంబర్ 92/2024 గల ఈ కేసులో చిన్నారి తల్లి ఫిర్యాదు మేరకు అప్ గ్రేడ్ సి ఐ శ్రీనివాసులు కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. అప్పటి డిఎస్పి ఇన్వెస్టిగేషన్ అధికారి అయిన, కన్జక్షన్, ప్రస్తుత డి.ఎస్.పి కెవి మహేష్, సి ఐ ఆంజనేయులు దర్యాప్తు చేపట్టి ఈ కేసులో చార్జ్ షీట్ దాఖలు చేశారన్నారు. 17 మంది సాక్షులను ప్రవేశపెట్టిగా, అన్ని కోణాల్లో ఈ కేసును సమగ్రంగా విచారించిన అనంతపురం పోక్సో కోర్టు జడ్జి, చినబాబు, నిందితుడి గంగాధర్ కి సోమవారం యావ జీవ కారాగార శిక్ష , 10,000 జరిమానా తో పాటు సాక్ష్యమును తారుమారు చేసే ప్రయత్నం చేసినంధుకు ఐదు సంవత్సరాలు జైలు శిక్ష 10,000 రూపాయల జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించారన్నారు. పక్కాగా దరాప్తు చేసిన డీఎస్పీ లు కంజక్షన్ , కెవి మహేష్ , సి ఐ శ్రీనివాసులు,అప్ గ్రేడ్ సిఐ ఆంజనేయులు, ప్రాసిక్యూషన్ తరుపున వాదించిన స్పెషల్ ఏపిపి ఈశ్వరమ్మ, సుజన, లక్ష్మీనారాయణ , కోర్టు కానిస్టేబుల్ మల్లికార్జున, కానిస్టేబుల్ పవన్ కుమార్, కోర్టు లిఐసన్ ఆఫీసర్ ఏఎస్ఐ శ్రీనివాసులను జిల్లా ఎస్పీ అభినందించారు. జిల్లా ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన తర్వాత ఈ సంఘటన చోటుచేసుకున్న కొద్ది రోజులలోనే జిల్లా ఎస్పీ కేసును సీరియస్ గా తీసుకోవడంతో పాటు, కొత్త బి.ఎన్.ఎస్ చట్టాల ప్రకారం, నేరస్తుడికి శిక్ష పడేందుకు ఎంతో చొరవ తీసుకున్నారు. దీంతో నేరస్తుడికి సోమవారం యావ జీవకారాగార శిక్ష తీర్పు వెలువరించడంతో, రాష్ట్ర ఉన్నతస్థాయి పోలీస్ అధికారులు జిల్లా ఎస్పీని ప్రశంసించారు.



జిల్లా ఎస్పీ వి.రత్న

# చౌక బియ్యం..అంతుతేలని అక్రమం..!

## - బియ్యం మిల్లు నుంచి గిడ్డంగికి అక్రమ బియ్యం తరలింపు - 48 గంటలుగా కొనసాగుతున్న లెక్కింపు

## - ఇప్పటి వరకు 5 లారీలు, ఒక బొలెరోలో 154 టన్నుల తరలింపు - మరో 150 టన్నులకు పైగా నిల్వ ఉన్నట్లు అధికారుల అంచనా





లారీల్లో గుంతకల్లులోని గిడ్డంగికి తరలిస్తున్న చౌకబియ్యం, మిల్లులోని షెడ్లలో నిల్వ ఉంచిన చౌకబియ్యం

**యాడికి(తాడిపత్రి), ఆగస్టు 11, ప్రభాతవార్త:**

యాడికి మండల కేంద్రంలోని బియ్యం మిల్లులో అక్రమంగా నిల్వ ఉంచిన చౌక బియ్యం లెక్క48 గంటలు దాటినా తేలలేదు. ఆదివారం తెల్లవారు జామున ఏఎస్పీ ఆదేశాల మేరకు ప్రత్యేక పోలీసు బృందం దాడి చేసి 31 టన్నులుచౌక బియ్యం ఉన్న ఒక లారీని, 4 టన్నుల చౌక బియ్యమున్న బొలెరోను స్వాధీనం చేసుకున్న విషయం విదితమే. బియ్యం మిల్లులో ఇంకానిల్వ ఉనాయనే సమాచారంతో సీఎస్‌డీటీ మల్లేష్, ఎస్సై వెంకటరమణయ్య, వీఆర్వోలు, పోలీసు సిబ్బంది తనిఖీలు చేశారు. లెక్కకు మించి నిల్వ ఉన్నట్లు తేలడంతో సోమవారం తహసీల్దార్ ప్రతాప్‌రెడ్డి, సీఐ ఈరన్న కూడా బియ్యం మిల్లును సందర్శించి అక్రమ బియ్యం లెక్క తేల్చేపనిలో నిమగ్నమయ్యారు. సోమవారం సాయంత్రానికి 5 లారీలు, ఒక బొలెరో ద్వారా మిగతా 4 లో...

# 14న అనంతకు రానున్న వైఎస్ జగన్

**అనంతపురం సిటీ, ఆగస్టు 11 ప్రభాతవార్త**

మాజీ ముఖ్యమంత్రి, వైఎస్ఆర్‌సిపి అధ్యక్షులు వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఈ నెల 14న అనంతపురం నగరానికి రానున్నారు. మాజీ ఎమ్మెల్యే, ఉరవకొండ నియోజకవర్గ సమన్వయకర్త విశ్వేశ్వర్‌రెడ్డి తనయుడు యువజన విభాగం జోనల్ కన్వీనర్ ప్రణయ్‌రెడ్డి వివాహం ఈ నెల 14న నగరంలోని శ్రీనగర్ కాలనీ, ఇందుర ప్రస్తా జిఎంఆర్ గ్రౌండ్‌లో నిర్వహించనున్నారు. వివాహ కార్యక్రమానికి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి హాజరై నూతన వధువరులను ఆశీర్వదించనున్నారు. వివాహ వేడుకలకు సంబంధించి పెద్ద ఎత్తున ఏర్పాట్లను విశ్వేశ్వర్‌రెడ్డి కుటుంబీకులు చేపడుతున్నారు. వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి రాకకోసం అవసరమైన హెలీప్యాడ్‌ను సైతం రుద్రంపేట సమీపంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేస్తున్నారు. హెలీప్యాడ్ ప్రాంతాన్ని మాజీ ఎమ్మెల్యేలు విశ్వేశ్వర్‌రెడ్డి, పెద్దారెడ్డిలు సోమవారం పరిశీలించారు. పోలీసు అధికారులతో రూట్‌మ్యాప్‌పై చర్చించారు.



ఏర్పాట్లను పరిశీలిస్తున్న మాజీ ఎమ్మెల్యేలు విశ్వేశ్వర్‌రెడ్డి, పెద్దారెడ్డి

# ఆర్డిటి విషయంలో స్పందించిన జిల్లా ఎమ్మెల్యేలు, ఎంపీలు

## - ఢిల్లీలో నేతల హల్చల్ - కేంద్ర మంత్రులతో భేటీల మీద భేటీ - చక్రం తిప్పిన మంత్రి రామ్మోహన్ నాయుడు - వార్త ప్రత్యేక కథనానికి స్పందన



ఆర్డిటికి ఎఫ్‌సిఆర్‌ఏ అనుమతులు వచ్చే దెన్నడు..?

ఆర్డిటిపై ఈ నెల 5వ తేదిన వార్తలు వచ్చిన ప్రత్యేక కథనం



కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడుతో ఉమ్మడి అనంతపురం జిల్లా ఎమ్మెల్యేలు, ఎంపిలు ఢిల్లీలో కలిసిన దృశ్యాలు



**అనంతపురం, ఆగస్టు 11 ప్రభాతవార్త బ్యూరో**

ప్రముఖ స్వచ్ఛంద సంస్థ ఆర్డిటికీ ఎఫ్‌సిఆర్ఏ అనుమతులు ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వంపై ఉమ్మడి అనంతపురం జిల్లా ఎమ్మెల్యేలు, ఎంపీలతో ఒత్తిడి పెంచినట్లు కనిపిస్తోంది. కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడుతో కలిసి జిల్లా ఎంపీలు, ఎమ్మెల్యేలు ఢిల్లీలో సోమవారం కేంద్రమంత్రి అమిత్ షాను కలసి ఆర్డిటి సమస్యపై చర్చించడం, అమిత్ షా కూడా సానుకూలంగా స్పందించడం హర్షించదగ్గ పరిణామం. ఆగస్టు 17 తేదీ లోగా ఢిల్లీ నుంచి శుభవార్త వినే అవకాశం కనిపిస్తోంది. ఉమ్మడి అనంతపురం జిల్లా ఎమ్మెల్యేలు కాల్వ శ్రీనివాసులు, పరిటాల సునీత, అమిలినేని సురేంద్రబాబు, ఎమ్మెస్ రాజు, దగ్గుబాటి వెంకట ప్రసాద్, ధర్మవరం టిడిపి ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్ తదితరులు సోమవారం ఢిల్లీకి వెళ్లి ఇద్దరు ఎంపీలు బికే పార్థసారథి, అంబికా లక్ష్మినారాయణతో కలిసి పలువురు కేంద్ర మంత్రులను కలిసి ఆర్డిటి సమస్యను చర్చించారు. ఆర్డిటి విషయంలో మిగతా 4 లో...

# అంతా గోప్యమే...గప్ చుప్...!

## - గతంలో ఎన్నడూలేని విధంగా ప్రక్రియ ముందుకు -ఇంటార్వ్యులకు ఎంపికైన పలు ఆరోపణలు ఎదుర్కొంటున్న టీచర్లు

## - అర్హులైనా అభ్యర్థులకు న్యాయం జరిగేనా? - ఇది సమగ్రశిక్ష సెక్టోరియల్ పోస్టుల భర్తీ ప్రక్రియ తీరు

**అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 11 ప్రభాతవార్త**

టీచర్లతో ఫారిన్ సర్వీసు పోస్టుల భర్తీ ప్రక్రియను గోప్యంగా నిర్వహిస్తున్నారు. దరఖాస్తుల పరిశీలన, ఇంటార్వ్యులు కూడా గోప్యంగా నిర్వహించడం, ఇంటార్వ్యులకు ఎక్కువ మంది అభ్యర్థులను పిలవ డం, అది కూడా రెండు రోజులు ఇంటార్వ్యులు నిర్వహిస్తున్నట్లు నిర్ణయాలు తీసుకోవడం, పలు ఆరోపణలు ఎదుర్కొంటున్న టీచర్లను ఇంటార్వ్యులకు ఎంపిక చేయడం పలు విమర్శలకు దారితీస్తుంది. గతంలో ఎన్నడూలేని విధంగా ఈ ప్రక్రియ నిర్వహిస్తుండటం గమనార్హం.

అనంతపురం జిల్లా సమగ్రశిక్షలో ఏఎంవో, అసిస్టెంట్ ఏఎంవో, అసిస్టెంట్ సిఎంవో, అసిస్టెంట్ ఐఈడీ, అసిస్టెంట్ అలెస్కో, ఏఎస్‌వో పోస్టులు భర్తీకి జూన్ 24న నోటిఫికేషన్ విడుదల చేశారు. అదే నెల 30 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరించారు. మొత్తం172 దరఖాస్తులు వచ్చాయి. ఓఅధికారి ఏకపక్ష నిర్ణయంతో దరఖాస్తుల పరిశీలన ప్రక్రియను ఎన్నడూలేని విధంగా కలెక్టరేట్ కమాండ్ కంట్రోల్ రూంలో ప్రత్యేక టీంలతో గోప్యంగా నిర్వహించారు. అదే విధంగా ఆరు పోస్టులకు పది లేదా పదిహేను మందిని మాత్రమే ఇంటార్వ్యులకు ఎంపిక చేయాల్సివుంది. కానీ 47 మంది అభ్యర్థులను ఇంటార్వ్యులకు ఎంపిక చేయడం గమనార్హం. అంతే కాకుండా ఇంటార్వ్యులకు ఎంపికైన టీచర్లలో పలువురు అనేక ఆరోపణలు ఎదుర్కొంటున్న టీచర్లు ఉండటం గమనార్హం. ఒక రోజు మొత్తం లేదా సగం రోజు మాత్రంప నిర్వహించాల్సిన ఇంటార్వ్యులను ఆ అధికారి ఏకపక్ష నిర్ణయం వలన గతంలో ఎన్నడూలేని విధంగా ఇంటార్వ్యులను రెండు రోజులు నిర్వహిస్తుండటం గమనార్హం. అది కూడా కలెక్టరేట్ కమాండ్ కంట్రోల్ రూంలో నిర్వహిస్తుండటం, అందులో మొదటిరోజు సోమవారం ఉదయం 10 గంటలకు ఇంటార్వ్యులు నిర్వహిస్తామని చెప్పి... మధ్యాహ్నం ఒంటి గంటకు ప్రారంభించడం ఆ అధికారి ఏకపక్ష నిర్ణయమే అందుకు కారణం. ఇన్‌ఛార్జ్ కలెక్టర్, డీఈవో, డైట్ ప్రిన్సిపాల్, ఏపీసీ కలిసి నిర్వహించిన ఇంటార్వ్యులకు 25 మందికి గాను 22 మంది మాత్రమే హాజరైయ్యారు. ఇక రెండో రోజు మంగళవారం మిగతా 4 లో...



ఇంటార్వ్యులు జరిగే కేంద్రంలో మధ్యాహ్నం ఒంటి గంట సమయంలో ఖాళీగా కూర్చున్న అభ్యర్థులు

02ATP27_02ATP27.qxd 11-08-2025 PM 10:41 Page 1



## ప్రవేశ నిషేధ జీవోపై నిరసన

### కార్పొరేట్ పాఠశాలల మేలుకోసమే జీవో



నిరసన తెలుపుతున్న విద్యార్థి సంఘం నాయకుడు బాబావలి తదితరులు.

**హిందూపురం టౌన్ ఆగస్టు 11 ప్రభాతవార్త**

పాఠశాలల్లో ఇతర వ్యక్తుల ప్రవేశాన్ని నిషేధిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రత్యేక జీవో జారీ చేసింది. ఈ జీవోను వ్యతిరేకిస్తూ సోమవారం హిందూపురం పట్టణంలో పి.డి.ఎస్.యు విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు బాబావలి ఆధ్వర్యంలో అంబేద్కర్ కూడలి వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా బాబావలి మాట్లాడుతూ కార్పొరేట్ పాఠశాలల మేలుకోసమే జీవో రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిందని ఆరోపించారు. విద్యార్థి సంఘాలు రాజకీయం కోసం కాదని విద్యార్థుల సమస్యల పరిష్కారానికి హక్కుల కోసం విద్యారంగంలో జరుగుతున్న అన్యాయాలపై పోరాటాలు నిర్వహించేందుకు విద్యార్థి సంఘాలు ఉన్నాయని అలాంటి విద్యార్థి సంఘాలను పాఠశాలలలోకి రాకుండా నిషేధించడం ఏంటని రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఇది ముమ్మాటికి ప్రజాస్వామ్యాన్ని అనగా చర్య అని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఈ జీవోను వెనుక తీసుకోవాలని లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అనుదీప్, నాజీర్, అనిల్, ఆసిఫ్, అభి, ఆకాష్, విద్యార్థి సంఘం నాయకులు పాల్గొన్నారు.

## ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగరాలి



ర్యాలీలో పాల్గొన్న బిజెపి నాయకుడు రమేష్ రెడ్డి తదితరులు.

**హిందూపురం టౌన్ ఆగస్టు 11 ప్రభాతవార్త**

ప్రధాని నరేంద్ర మోడీ పిలుపుమేరకు ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగరాలని బిజెపి నాయకుడు, మినిస్ట్రీ ఆఫ్ అగ్రికల్చర్ సెంట్రల్ సీడ్స్ డైరెక్టర్ రమేష్ రెడ్డి అన్నారు. సోమవారం హిందూపురం పట్టణంలో హర్గర్ తిరంగా ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా రమేష్ రెడ్డి మాట్లాడుతూ ఆజాద్ కా అమృత్ మహోత్సవంలో, స్వాతంత్ర సేవా వారోత్సవాల్లో భాగంగా దేశభక్తి పుట్టిపడేలా ప్రతిఇంటిపై జాతీయ జెండాను ఎగరవేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు శేఖర్, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు రవితేజ రెడ్డి, హిందూపురం మున్సిపాలిటీ పదకొండవ వార్డు కౌన్సిలర్, బిజెపి పట్టణ అధ్యక్షురాలు అంజలి రమేష్ రెడ్డి, పట్టణ బిజెపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన వాల్మీకి సంఘం అధ్యక్షులు



నూతన దంపతులతో వాల్మీకి సంఘం అధ్యక్షులు

**డి.హిరేహాళ్ ఆగస్టు 11 ప్రభాతవార్త**

రాయదుర్గం నియోజకవర్గం వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు నాయకుల బండి క్రిష్టప్ప వివాహ రిసెప్షన్ వేడుకల్లో పాల్గొని నూతన దంపతులను దీవించారు. సోమవారం కనేకల్లు రామ్ నగర్ లో జరిగిన ద్దతిప్పయ్య వారి పెళ్లి పిలుపు మేరకు ఆ సంక్షేమ సేవా సమితి మీడియా సలహాదారులు తలారి మల్లయ్య, మిత్రులతో కలిసి వివాహ రిసెప్షన్ కార్యక్రమంలో పాల్గొన్నారు. లలితమ్మ, రామన్న దంపతు లఆహ్వానం మేరకు వివాహ రిసెప్షన్ వేడుకల్లో పాల్గొని నూతన దంపతులు సాయి ప్రియాంక, విక్రమ్ లను దీవించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు. ఈ నేపథ్యంలో ఆయన నూతన దంపతులతో మాట్లాడుతూ మీ వివాహ జీవితం సుఖ సంతోషాలతో సాగాలని ఎలాంటి మనస్పర్ధలకు తావివ్వకుండా మీ జీవితానికి మీరే బంగారు బాటలు వేసుకోవాలని ఆయన వధూవరులకు సూచించారు. మూడుముళ్ల బంధంతో ఒకటైన మీ దాంపత్య బంధం మీ ముందు తరాల వారికి ఆదర్శంగా నిలవాలని ఆయన నూతన దంపతులకు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో మిత్రులు న్యాయవాదులు సూర్యజాన్సన్, రఘునాయక్, విశ్రాంతి ఉద్యోగి గొల్ల గోపాల్ పాల్గొన్నారు.

## పడమటి కోడి పల్లి లో పడకేసిన పారిశుధ్యం

### గ్రామాలలో అధికారుల పనితీరు ఇదేనా

**బ్రహ్మసముద్రం ఆగస్టు 11 ప్రభాతవార్త**



పడమటి కోడిపల్లిలో బురద నీరు

మండలంలోని పడమటి కోడి పల్లి గ్రామంలో పడకేసిన పారిశుధ్యం పడమటి కోడిపల్లి ప్రధాన రహదారిలో మురుగునీరు నిలిచి చుట్టుపక్కల ఉన్న ఇళ్లలోకి దుర్వాసన వచ్చి దోమలు పెరుగుతున్నాయని ఇలా ఉంటే వర్షాకాలం మురుగునీరు చేరి సీజనల్ వ్యాధులు వ్యాపిస్తాయి అని ప్రజలు వాపోతున్నారు గ్రామాలలో పారిశుధ్యం మెరుగుపరచాల్సిన అధికారులుగ్రామాల వైపు కన్నెత్తి చూడరన్న విమర్శలు ప్రజల నుండి వినిపిస్తున్నాయి మండలంలోని పలు గ్రామాలలో పారిశుద్ధం పేరుకుపోయి విష జ్వరాలు ప్రభలకముందే అధికారుల స్పందించి మురుగునీరు తొలగించి ప్రజల ఆరోగ్యాలను కాపాడుతారా ఇప్పటికైనా అధికారులు స్పందించి మురుగునీరు తొలగించి గ్రామాలలో పారిశుద్ధం చేపడతారా వేచి చూడాలి

## ఒంటరితనం భరించలేక ఆత్మహత్య

**బ్రహ్మసముద్రం ఆగస్టు 11 ప్రభాతవార్త**



మండలంలోని కన్నెపల్లి గ్రామానికి చెందిన హరిజన హనుమంతు( 42) ఆదివారం రాత్రి ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. గత మూడు ఏళ్ల క్రితం భార్య మల్లక్క మృతిచెందగా అప్పటినుంచి హనుమంతు మనోవేదనకు గురవుతున్నాడు. తన ఇద్దరు కుమారులకు పెళ్లిళ్ల చేయలేదని, వంటరి జీవితం భరించలేక మనస్థాపంతో ఆత్మహత్య చేసుకున్నాడు. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై నరేంద్ర కుమార్ తెలిపారు.

← మృతి చెందిన హనుమంతు

## అవసరమైన ఎరువులను అందుబాటులో ఉంచాలి



మాట్లాడుతున్న రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు

**డి.హిరేహాళ్ ఆగస్టు 11 ప్రభాతవార్త**

పంటలకు అవసరమైన ఎరువులను అందుబాటులో ఉంచి యూరియా కొరతను నివారించాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు మల్లికార్జున రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం డి.హిరేహాళ్ మండల కేంద్రంలో సిపిఎం కార్యాలయంలో మాట్లాడుతూ రసాయనిక ఎరువులు ప్రైవేట్ ఏజెన్సీల వరమవుతున్నాయని రాష్ట్ర ప్రభుత్వం ఈ విధానాన్ని నియంత్రించి ఎరువుల విక్రయం ప్రభుత్వ ఏజెన్సీలకు అప్పగించాలని ఆయన చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ఏ నిబంధనతో జిల్లాలకు సరఫరా చేస్తున్న రసాయనిక ఎరువుల కోటాను 70శాతంనుండి 80శాతం ప్రైవేట్ వ్యాపారులకు కేటాయిస్తున్నారని ఆయన ప్రశ్నించారు. సొసైటీలకు, డిసిఎంఎస్‌లకు అరకొరగా కేటాయించడంతో ప్రైవేట్ వ్యాపారులు ఎరువులు కొరతను సృష్టించి అధిక ధరలకు విక్రయించి లాభాలు గడుస్తున్నారన్నారు. రైతులు ఎరువులు కొనుగోలు సమయంలో ఎరువుల దుకాణాల నుంచి లింకు ఉత్పత్తులుగా భావించే నానో ఎరువులు, బయో స్టిములేంట్స్ లాంటి ఎరువులను కొనాలని ప్రవేట్ ఎరువుల వ్యాపారస్తులు రైతులపై ఒత్తిడి తీసుకురావడం తీవ్ర అన్యాయమని విమర్శించారు. యూరియా కావాలంటే ఇతర ఎరువులను కొనాలని బలవంతంగా అంటగట్టడం 1955 నిత్యవసరల చట్టానికి విరుద్ధమన్నారు. ఎరువులను రాష్ట్ర ప్రభుత్వమే నేరుగా ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలు, డిసిఎస్ఎంఎస్‌లు, రైతు సేవ కేంద్రాల ద్వారా ఎరువులను రైతులకు ఎరువులు అందుబాటులో ఉంచాలన్నారు. గతంలో పోలిస్తే ఈ సంవత్సరం ఎరువుల ధరలు పెరిగాయని యూరియ, డిఏపి 28280 ఎరువులు మినహా మిగతా వాటి ధరలు పెంచి రైతులకు అన్యాయం చేయడం ఎంతవరకు సమంజసమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సగటు బస్తాకు రూ.50లు నుంచి 350 రూపాయలకు పైగా పెరిగాయని 1026 26 50 కేజీల ఎరువు బస్తా ధర రూ.1.470లు నుంచి రూ 1.800 ల వరకు పెరిగిందన్నారు. ఫాటోస్ 50 కేజీల బస్తా ధర రూ 1550ల నుంచి రూ 1800లు కావడంతో రైతులకు పెనుభారంగా మారిందని డ్రిప్పు ద్వారా వినియోగించే ఎరువులు ధరలు ఇప్పటికీ 25 నుంచి 60 శాతం మేరకు పెరగాయని ఉద్యానవన పంటలకు ఉపయోగించే మైక్రో న్యూట్రియన్స్ (సూక్ష్మ పోషకాలు) కూడా అందుబాటులో లేవన్నారు. అన్నదాతలకు ప్రభుత్వం సబ్సిడీతో యూరియా సరఫరాచేసి కొరత ఏర్పడకుండా చర్యలు చేపట్టాలని ఆయన తెలిపారు. పొలాల్లో మట్టి నమూనా పరీక్షలు చేస్తున్నా వాటి ఆధారంగా ఎలాంటి ఎరువులు వాడుకోవాలో వ్యవసాయ అధికారుల అన్నదాతలకు అవగాహన పరచడంలో విఫలం అవుతున్నారని ఆయన చెప్పారు. సేంద్రియ ఎరువులు పశువులు ఎరువులు అందుబాటులో లేవు సూక్ష్మ పోషకాలు ప్రభుత్వం సరఫరా చేయటం లేదు గత కొన్ని సంవత్సరాలుగా కేంద్రరాష్ట్రప్రభుత్వాలు రైతులకు అవసరమైన ఎరువులు అందుబాటులో ఉంచడంలో విఫలం అవుతున్నాయన్నారు. కేంద్రప్రభుత్వం ఇరువుల సబ్సిడీపై కోత విధించి ఈ విషయాన్ని కప్పిపుచ్చుకోవడానికి ఎక్కువగా ఎరువులు వాడుతున్నారని రైతులుపై నెట్టి తప్పించుకోవడం సిగ్గుచేటు అన్నారు. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి ఖరీఫ్ సీజన్లో రైతన్నకి అవసరమైన ఎరువులను అందుబాటులో ఉంచి ప్రభుత్వ ఏజెన్సీల ద్వారా సరఫరా చేయాలన్నారు. ఈవిధానంతో ప్రవేట్‌వ్యక్తుల బ్లాక్ మార్కెట్ విక్రయాలను అరికట్టి పెరిగిన ఎరువులధరలను తక్షణమే తగ్గించాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు విజ్ఞప్తి చేశారు.

## ఆర్డిటి కోసం మహిళా సంఘాల భారీ ర్యాలీ

### -ఆర్డిటి లేకపోతే పేదల మనుగడ ప్రశ్నార్థకమవుతుందని ఆందోళన -తహసిల్దార్ కు వినతి పత్రం

**కళ్యాణదుర్గం, ఆగస్టు 11 ప్రభాతవార్త :**




ఆర్‌డిటిని కాపాడుకోవాలంటూ మహిళా సంఘాలు ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

ఆర్డిటి సంస్థను కాపాడుకోవాలని, ఆర్డిటి సంస్థకు కేంద్ర ప్రభుత్వం నిలిపివేసిన ఎస్ సి ఆర్ ఏ రెన్యువల్ను పునరుద్ధించాలని కళ్యాణ్ దుర్గం నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న మహిళా సంఘాల ఆధ్వర్యంలో సోమవారం భారీ ర్యాలీ నిర్వహించారు. పట్టణంలోని వాల్మీకి సర్కిల్ నుండి తాసిల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ సాగించారు. అనంతరం ఆర్డిటి సంస్థకు ఎస్ సి ఆర్ ఏ రెన్యువల్ చేయాలని ఆర్డిటి సంస్థ సేవలను జిల్లాలో కొనసాగించాలని తాసిల్దార్ కు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా ఆర్డిటి అభిమానసంఘం నాయకులు అక్కులప్ప, లక్ష్మణ మూర్తిమాట్లాడుతూ సుమారు 50సంవత్సరాల నుండి కరువుకు నిలయమైన అనంతపురం జిల్లాలో పేదరిక నిర్మూలన కోసం విద్యా,వైద్య వ్యవసాయం, ఉపాధి, ఉద్యోగ కల్పన రంగాలలో అనేక సేవా కార్యక్రమా లను అమలు చేశారన్నారు. ప్రభుత్వం కూడా చేయలేని ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేశారన్నారు. ఎస్సీ కాలనీలలో ఆర్డిటి గృహాలు ఎంతో సౌకర్యవంతంగా ఉన్నాయన్నారు. ప్రధానంగా హరిజన గిరిజన బడుగు బలహీన వర్గాలలో కులమత ప్రస్తావన లేకుండా సేవా కార్యక్రమాలను సంక్షేమ పథకాలను అమలు చేశారన్నారు. ప్రజలకు అత్యంత చిరుగా ఉన్న ఆర్డిటి సంస్థకు కేంద్ర ప్రభుత్వం ఎఫ్‌సిఆర్ఏ రెన్యువల్ చేయకుండా వేధించడం దారుణమన్నారు. ఆర్‌డిటి సంస్థ మనుగడ సాగించకపోతే కరువు జిల్లా అయినా అనంతపురం జిల్లాలోని పేదప్రజలే నష్టపోతారని ఆవేదన వ్యక్తంచేశారు. ఈకార్యక్రమంలో మోరేపల్లి ఎల్లప్ప, మోరేపల్లి, హనుమంత రాయప్ప, తిప్పన్న, తిప్పేస్వామి రమేష్ చంద్ర, మహిళా సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## అలా రావడం..ఇలా వెళ్లిపోవడం..!

### -ఆట విడుపు కేంద్రంగా ప్రజా సమస్య పరిష్కార వేదిక



ఉరవకొండలో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో మధ్యాన్నం 12 గంటల సమయంలో కొద్ది మంది మాత్రమే ఉన్న దృశ్యం

**ఉరవకొండ, ఆగస్టు 11 ప్రభాతవార్త**

ఉరవకొండ మండల తహశీల్దార్ కార్యాలయంలో ప్రతి సోమవారం జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం కొందరు అధికారులకు ఆటవిడుపు కేంద్రంగా మారింది. ఉదయం 10 గంటల నుండి కనీసం మధ్యాన్నం 1 గంట వరకు అన్ని శాఖలకు చెందిన అధికారులు కచ్చితంగా ఉండి ప్రజా సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పదే పదే చెబుతున్నా ఉరవకొండలో మాత్రం కొన్ని శాఖల అధికారులు అలా రావడం, హాజరు పట్టికలో సంతకాలు చేయడం అర గంట, గంటలోపే అక్కడి నుండి వెళ్లిపోవడం పరిపాటిగా మారింది. సోమవారం జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో మళ్లీ అదే సీన్ రిపీట్ కావడం కనిపించింది. ఉదయం అధికారులతో నిండుగా కనిపించిన వేదిక 12 గంటల సమయానికి సగం మంది అధికారులు వెళ్లిపోవడంతో వెలవెలబోతూ కనిపించింది. ఇక్కడ ఎలాగో అధికారులు సరిగ్గా అందుబాటులో ఉండరన్న ఉద్దేశంతో ప్రజలు ఎక్కువ మంది జిల్లా కలెక్టరేట్‌లో జరిగే వేదికకు వెళ్లి అర్జీలు సమర్పిస్తున్న విషయం తెలిసిందే.

## లక్ష్మినరసింహస్వామి ఆలయ పాలక మండలి నియామకానికి నోటిఫికేషన్ జారీ

### -20 రోజుల లోపు ఆసక్తిగలవారు దరఖాస్తులు సమర్పణకు అవకాశం -విలేఖరులతో ఆలయ కార్యనిర్వహణ అధికారి సాకే రమేష్‌బాబు



లక్ష్మినరసింహస్వామి మూలవిరాట్

**ఉరవకొండ, ఆగస్టు 11 ప్రభాతవార్త**

మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహోబిళం లక్ష్మినరసింహస్వామి ఆలయ నూతన పాలక మండలి నియామకానికి దేవాదాయ ధర్మాదాయశాఖ రాష్ట్ర కమీషనర్ ఈనెల 7వ తేదీన నోటీఫికేషన్ జారీ చేశారని ఆలయ కార్యనిర్వహణ అధికారి సాకే రమేష్‌బాబు తెలిపారు. సోమవారం ఆయన ఈ మేరకు మీడియాకు వివరాలు వెల్లడించారు. పాలక మండలి సభ్యులుగా నియామకం కోసం ఈ ప్రకటన వెలువడినప్పటి నుండి 20 రోజుల్లోపు దేవాదాయ ధర్మాదాయశాఖ చట్టం 30/87 నందు 5 (1) ఆఫ్ సెక్షన్ దరఖాస్తు (ఫారం-11) ద్వారా కార్యనిర్వహణాధికారి, లక్ష్మినరసింహస్వామి దేవస్థానం, పెన్నహోబిళం వారి కార్యాలయమునకు ఆసక్తిగల అభ్యర్థులు వచ్చి దరఖాస్తులు సమర్పించాల్సి ఉంటుందన్నారు. దరఖాస్తులతోపాటు కుల ధ్రువీకరణ పత్రం, ఆధార్ కార్డు జిరాక్స్ కాపీలు, రెండు పాస్‌పోర్టు సైజు ఫోటోలతో దరఖాస్తులు నేరుగా లేదా రిజిస్టర్ పోస్టు ద్వారా పంపవచ్చన్నారు. ఇతర వివరాలను దేవస్థానం కార్యాలయంలో పనివేళల్లో తెలుసుకోవచ్చని ఈవో సాకే రమేష్‌బాబు వివరించారు.

## ప్రతి పౌరుడు దేశభక్తి కలిగి ఉండాలి

### స్వాతంత్రోద్యమ స్ఫూర్తిని చాటడానికి హర్ ఘర్ తిరంగా కళ్యాణదుర్గంలో ఆర్ ఘర్ తిరంగా ర్యాలీ

**కళ్యాణదుర్గం ఆగస్టు 11 ప్రభాతవార్త:**




హర్ ఘర్, తిరంగా ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

ప్రతి పౌరుడు దేశభక్తి కలిగి ఉండాలని, స్వాతంత్రోద్యమ స్ఫూర్తిని చాటి చెప్పాలని మున్సిపల్ కమిషనర్ వంశీకృష్ణ భార్గవ్ పేర్కొన్నారు. హర్గర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ సిబ్బందితో పాటు ఐసిడిఎస్ ఆరోగ్యశాఖ, సచివాలయాలం ఆధ్వర్యంలో అన్నిశాఖల అధికారులుహర్ ఘర్ తిరంగా ర్యాలీలో పాల్గొన్నారు. టీ సర్కిల్ నుండి అంబేద్కర్ సర్కిల్ వరకు దేశభక్తిని చాటి చెబుతూ ర్యాలీ నిర్వహించారు. స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రతిఇంటిపైన జాతీయ జెండాను ఎగురవేసి జాతి సమగ్రతను, సమైక్యతను, భద్రతను చాటి చెప్పాలని సూచించారు. డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓరాజేష్‌కుమార్, సిడిపిఓప్రసన్నలక్ష్మి, మున్సిపల్‌మేనేజర్ లక్ష్మి నారాయణ, శానిటరీఇన్స్పెక్టర్ అలీఖాన్,అంగన్వాడిఆశావర్కర్లు పాల్గొన్నారు.

## హస్తినలో...రాహుల్ అరెస్టు దుర్మార్గం

### -కాంగ్రెస్ పార్టీ పెనుకొండ నియోజకవర్గం ఇన్‌చార్జ్ నరసింహులు ఆగ్రహం

**గోరంట్ల, ఆగస్టు 11 ప్రభాతవార్త**



కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ నరసింహులు (ఫైల్ ఫోటో)

గత పార్లమెంట్ ఎన్నికల్లో అక్రమ మార్గాల ద్వారా గద్దెనెక్కిన ప్రధాని నరేంద్రమోడీ గత పార్లమెంట్ ఎన్నికల్లో భారత ఎన్నికల కమీషన్ బిజెపి ఎన్నికల కమీషన్‌గా మారి బిజెపిని గెలిపించిందని కాంగ్రెస్ పార్టీ పెనుకొండ నియోజకవర్గం ఇన్‌చార్జ్ పాలసముద్రం నరసింహులు ఆరోపించారు. దేశవ్యాప్తంగా ఎన్నికల కమీషన్ చేసిన అవకతవకలు స్పష్టమైన ఆధారాలతో సేకరించి రాహుల్‌గాంధీ దేశ ప్రజల ముందు వుంచడం జరిగిందన్నారు, ఈ అవకతవకల విషయమై ఈరోజు ఇండియా కూటమి నేతలు మరియు పార్లమెంట్ సభ్యులు భారత ఎన్నికల సంఘంను కలిసి ఎన్నికల్లో జరిగిన అవకతవకలను సాక్షాదారాలతో సహా సమర్పించడానికి వెళుతుంటే ఇండియా కూటమి నాయకులను రాహుల్‌గాంధీని సోమవారం ఢిల్లీలో పోలీసులు అక్రమంగా అరెస్ట్ చేయడం సిగ్గుచేటన్నారు. ఈ అరెస్టును ప్రతి భారతీయ పౌరుడు, మేధావులు, ప్రజాస్వామ్య వాదులు ఖండించాలన్నారు. మోడీ ప్రధాని అయిన తరువాత అతనికి మద్దతు ఇస్తున్న పార్టీలనే రాష్ట్రాల్లో గెలిచేలాగా ఎన్నికల సంఘంతో కుమ్మక్కై గెలిపిస్తున్నారన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో కూడా ఎన్నికల ప్రక్రియ ముగిసిన తరువాత 12.5 శాతం ఓట్లు రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 50 లక్షలు ఓట్లు అదనంగా నమోదు కావడం జరిగిందన్నారు. ఈ విషయంలో కేసుల భయంతో వైసిపి అధినేత జగన్ తమకు జరిగిన అన్యాయంపై స్పందించడానికి పోరాడడానికి కూడా భయపడుతున్నారన్నారు. కావున సుప్రీంకోర్టు వెంటనే జోక్యం చేసుకొని ఎన్నికల కమీషన్ పైన క్రిమినల్ కేసులు నమోదు చేసి కేంద్ర ప్రభుత్వాన్ని అదేవిధంగా రాజస్థాన్, ఆంధ్రప్రదేశ్, గుజరాత్ రాష్ట్ర ప్రభుత్వాలను రద్దుచేసి బ్యాలెట్ పద్ధతిలో ఎన్నికలు జరపాలని పెనుకొండ కాంగ్రెస్ పార్టీ తరుపున డిమాండ్ చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు.

## కరాటే ఛాంపియన్‌షిప్‌లో విద్యార్థినుల ప్రతిభ

**గుంతకల్లు, ఆగస్టు 11 ప్రభాతవార్త**



విద్యార్థినులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

ఆల్ ఇండియా ఓపెన్ కరాటే ఛాంపియన్‌షిప్ 2025లో ఎస్‌జెపి ప్రభుత్వ పాఠశాల విద్యార్థినులు ప్రతిభ చూపారు. కర్ణాటక రాష్ట్రం లోని గౌరీ బిదనూరులో నిర్వహించిన 7వ ఆల్ ఇండియా ఓపెన్ పోటీల్లో ఫైటింగ్ ఈవెంట్ విభాగంలో 8వ తరగతి చదువుతున్న కె.నాగేశ్వరి, 10వ తరగతి విద్యార్థిని కె.ఇందులు ద్వితీయ స్థానం సాధించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మురళీకృష్ణ, ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయులు గోపాల్‌రెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయులు వేణుగోపాల్, జ్యోతి, రాజేష్‌లు వారిని అభినందించి జ్ఞాపికలు అందజేశారు.

## ఘనంగా తిమ్మప్పస్వామి కళ్యాణోత్సవం

**గుత్తి, ఆగస్టు 11 ప్రభాతవార్త**



స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన దృశ్యం

మండలంలోని బసినేపల్లి గ్రామంలో సోమవారం శ్రీగద్దెరాళ్ల తిమ్మప్ప స్వామి వారి కళ్యాణోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు సుధీంద్రనాథ్ ఆధ్వర్యంలో వేద పండితుల వేదమంత్రాల నడుమ స్వామివారి కల్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. అంతకుమునుపు స్వామి, అమ్మవారికి సుగంధ ద్రవ్య పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించారు. అనంతరం భక్తాదులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు.

## ఆర్ అండ్ బి నిధులు రూ. 45 కోట్లు విడుదల

### వెల్లడించిన ఎమ్మెల్యే పిఎ, మున్సిపల్ ఛైర్మన్



మీడియాతో వీరయ్య, రమేష్

**హిందూపురం ఆగస్టు 11 ప్రభాతవార్త**

హిందూపురం నియోజకవర్గంలో ఆర్ అండ్ బి శాఖ ద్వారా వివిధ అభివృద్ధి పనుల కోసం రూ. 45 కోట్లు ప్రభుత్వం విడుదల చేసినట్లు ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ పిఎ వీరయ్య, మున్సిపల్ ఛైర్మన్ రమేష్ కుమార్ వెల్లడించారు. స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం సాయంత్రం మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. శాసనసభ్యులు బాలయ్య ప్రత్యేక కృషి తో రాష్ట్ర ప్రభుత్వం నుండి పెద్ద ఎత్తున నిధులను మంజూరు చేయిస్తూ ఉన్నారని వివరించారు. నియోజకవర్గం లో పట్టణము, మూడు మండలాల్లో రహదారులు, కాలువలు, కల్వర్టునిర్మాణం కోసం 45 కోట్ల రూపాయలు రోడ్లు మరియు భవనాల శాఖ నుంచి విడుదలయ్యాయి అన్నారు. అందుకు సంబంధించిన పరిపాలన అనుమతి జీవో ప్రతులను మీడియాకు అందజేశారు. ఇప్పటికే హిందూపురం నియోజకవర్గం అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక నిధులు నుండి 92 కోట్ల రూపాయలు కి సంబంధించిన అన్ని అనుమతులు పొంది టెండర్ దశలో ఉందన్నారు .అలాగే ఆహుడా నుంచి 15 కోట్ల రూపాయలు కూడా పరిపాలన అనుమతి పొందిందన్నారు. అలాగే అమృత్ పథకం ద్వారా 108 కోట్లతో సివేజ్ వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ కూడా ఏర్పాటు చేయబోతున్నట్లు వారు పేర్కొన్నారు. హిందూపురం అభివృద్ధి కోసం శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ ఇటీవల కేంద్ర మంత్రులనుకూడా కలిశారుఅన్నారు. 45కోట్లరూపాయలు నియోజకవర్గంలో ముఖ్యమైన రహదారులు నిర్మాణం చేపట్టబోతున్నట్లు ఇందులో భాగంగా చిలమత్తూరు రోడ్డు వెడల్పుకు, రహదారి నిర్మాణం కోసం అలాగే లేపాక్షి రాష్ట్ర సరిహద్దు రహదారి వెడల్పు బసవనపల్లి రోడ్డు పెన్నా నది వంతెన బసనపల్లి రోడ్డు కొండూరు నుండి రాచపల్లి, చలివెందల మీదుగా రహదారి నిర్మాణం, చిత్రావతి నది వంతెన నుండి హిందూపూర్ కొడికొండ లేపాక్షి రోడ్ మీదుగా రహదారి, వంతెనల నిర్మాణం, కంచిసముద్రం వంతెనలు, పట్టణంలో హిందూపురం కదిరి రహదారి అలాగే కొట్నూరు చౌడేశ్వరి కాలనీ వంతెనలు నిర్మాణం జరుగుతుందని చెప్పారు.

## శ్రీ గురు రాఘవేంద్ర స్వామి 354వ మధ్యారాధన మహోత్సవం

### అష్టోత్తర పారాయణం పంచామృతాభిషేకం, తులసి అర్చనతో ప్రత్యేక పూజలు

**కళ్యాణదుర్గం, ఆగస్టు 11 ప్రభాతవార్త :**



శ్రీ రాఘవేంద్ర స్వామి మఠంలో పూజా కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం



శ్రీ రాఘవేంద్ర స్వామి బృందావన మందిరానికి ప్రదక్షిణలు నిర్వహిస్తున్న దృశ్యం

కళ్యాణదుర్గం పట్టణములోని దొడగట్ట రోడ్డులో నూతనంగా నిర్మించిన శ్రీ గురు రాఘవేంద్ర స్వామి మఠం లో శ్రీ మంత్రాలయ రాఘవేంద్ర స్వామి మఠాధిపతి శుభదేంద్ర స్వామీజీ ఆదేశాల మేరకు సోమవారం శ్రీ రాఘవేంద్ర స్వామి 354వ మధ్యారాధన మహోత్సవ కార్యక్రమాన్ని శ్రీ రాఘవేంద్ర స్వామి బృందావన ప్రవేశ సందర్భంగా కన్నుల పండుగగా నిర్వహించారు. ఈ సందర్భంగా అష్టోత్తర పారాయణం, పంచామృత అభిషేకం, తులసీ దళాల అర్చన, ప్రత్యేక అలంకరణలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు శ్రీ రాఘవేంద్ర స్వామి పాటలతో భజన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం శ్రీ రాఘవేంద్ర స్వామి శ్లోకాలతో బృందావన ప్రదర్శనలు నిర్వహించారు. అనంతరం మహా మంగళహారతి కార్యక్రమంతో ముగించి, అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు త్రివిక్రమరావు, పురుషోత్తం, బిఎస్ఎన్ఎల్ నారాయణ, డాక్టర్ లింగారెడ్డి, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బాబు మోసం సూపర్ సిక్స్ పథకాలు



పాత్రికేయలతో మాట్లాడుతున్న వైకాపా నాయకులు.

**సోమందేపల్లి ఆగస్టు 11 ప్రభాతవార్త**

ఎన్నికల సమయంలో ప్రజలకు చంద్రబాబు నాయుడు ఎన్నో హామీలు ఇచ్చారని, కూటమి ప్రభుత్వం వచ్చాక ఆ హామీలను నెరవేర్చడంలో సీఎం చంద్రబాబు విఫలమయ్యారన్నార సోమందేపల్లి మండలం పందిపర్తి గ్రామంలో సోమవారం సాయంత్రం బాబు షూరిటీ, మోసం గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు, రీ కాల్ చంద్రబాబు మేనిఫెస్టో అంటూ స్కానర్లను చేత బూని, సూపర్ సిక్స్ పథకాలు వెంటనే అమలు చేయాలి అంటూ నినాదాలు చేశారు వైసీపీ శ్రేణులు, అనంతరం కన్వీనర్ గజేంద్ర మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్లో నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి, మహాలక్ష్మి పథకం, ఇంటికో ఉద్యోగం అంటూ ఎన్నో పథకాల హామీలను సీఎం చంద్రబాబు ప్రజలకు ఇచ్చారని, అయితే కూటమి ప్రభుత్వం వచ్చాక సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయకపోగా రాష్ట్ర ప్రజలకు కల్లి బొల్లి మాటలు చెబుతున్నారని, ఇప్పటికే ప్రజలు ఎంతో బాధపడుతున్నారని, కూటమి ప్రభుత్వంపై ఆవేశంగా ఉన్నారన్నారు, ఆంధ్రప్రదేశ్లో ఏ ఎన్నికలు జరిగినా వైఎస్ఆర్సిపి కి ప్రజలు ఓట్లు వేస్తారని, రాబోయే రోజుల్లో ఆంధ్రప్రదేశ్ సీఎం గా వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేస్తారు అన్నారు, ఈ కార్యక్రమంలో జడ్పిటిసి అశోక్, ఆదినారాయణ రెడ్డి, మేకలపల్లి, జూలుకుంట, బ్రాహ్మణపల్లి సర్పంచులు పరంధామ, సోమశేఖర్, జిలాన్ ఖాన్, మహిళా అధ్యక్షురాలు శివమ్మ, గూడూరు రమేష్, చల్లపల్లి ఈశ్వర్, డాక్టర్ బాబు, కో ఆప్షన్ నెంబర్ రఫీ, సంజీవ రాయుడు, డీలర్ సదాశివరెడ్డి, రవీందర్ రెడ్డి, సూర్య ప్రతాప్ రెడ్డి, మంజునాథ్ రెడ్డి,లాయర్ బాలాజీ, ఇమామ్ వలి, బండా శివ, మురళి, ఎంపీటీసీ సాయిరాం, సోమందేపల్లి పట్టణ ఉపాధ్యక్షుడు గట్టా మంజు, రాజశేఖర్ రెడ్డి, అశ్వత్ నారాయణ, ఫక్రు సాబ్, రాము, శ్రీరాములు, మహేష్, మురళి తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన నిరుపేదలకు ఇండ్ల పట్టాలు మంజూరు చేయాలి !

## - సంగమేష్ సర్కిల్ నుండి ర్యాలీ కలెక్టర్ కార్యాలయం దగ్గర ధర్నా

అనంతపురం, ఆగస్టు 11 ప్రభాతవార్త బ్యూరో

అనంతపురం నగరంలో సోమవారం భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్‌టియు)ఆధ్వర్యంలో అర్హులైన నిరుపేదలకు ఇళ్ల పట్టాలు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ సంగమేష్ సర్కిల్ నుండి కలెక్టర్ కార్యాలయం వరకు కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీ కొనసాగి అక్కడ ధర్నాను నిర్వహించారు. ఈ కార్యక్రమం ఉద్దేశించి ఐఎఫ్‌టియు జిల్లా ప్రధాన కార్యదర్శి బి.సురేష్, రాయలసీమ విద్యావంతుల వేదిక కార్యదర్శి వెంకటేష్, బిసి యువసేన రాష్ట్ర నాయకులు చంద్ర చర్లహరి మాట్లాడుతూ.. అనంతపురం జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వలస వచ్చి వివిధ వార్డుల్లో, శివారు ప్రాంతాలలో అనేకమ ంది పేదలు నివసించుచు చిన్నచిన్న కూలి పనులు చేసుకొని బతుకుతు న్నారు. మీరందరూ అనేక సంవత్సరాలుగా సొంత గృహాలు లేకుండా బాడుగ ఇళ్లల్లో నివసించు ఉండడంతో వారు సంపాదించిన డబ్బుల్లో ఎక్కు వ భాగం ఇంటి అద్దెలు చెల్లించడానికి ఖర్చు అవుతు ండడం, మిగిలిన సంపా దనలో పిల్లల చదువులకు, అనారోగ్యాలకు ఖర్చు అవుతుండడంతో అనేక మంది అప్పులు పాలై దుర్భరమైన జీవితాలను గడుపుతు న్నారు. వీరందరికీ ఇళ్ల పట్టాలు ఇవ్వాలని గతంలో తాహసిల్దార్, ఆర్డీవో గారికి వినతి పత్రా లను, వారికి సంబంధించిన లిస్టును అందజేయడం జరిగినది. అయి నా ఇప్పటివరకు వారందరికీ ఇళ్లపట్టాలు ఇవ్వడంలో అధికారులు తీవ్ర నిర్లక్ష్ యం చేయడం జరుగుతున్నది. కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీ మేరకు పట్టణ ప్రాంతాలలో రెండు సెంట్లు, గ్రామీణ ప్రాంతాలలో మూడు సెంట్లు అర్హులైన నిరుపేదలకు అందరికీ తాము అధికారంలోకి వస్తానే ఇళ్లప ట్టాలు ఇచ్చి, పక్కా గృహా లు నిర్మిస్తామని హామీ ఇచ్చి ఇప్పటి వరకు అమలు పరచలేదు. అనంతపురం నగరంలో ఇప్ప టికే అర్హులైన వారు పది వేల మంది ఉన్నారని ప్రభుత్వ రికా ర్డులు తెలుపుతు న్నాయి. వీరం దరికీ ప్రభుత్వం వెంటనే ఇళ్ల పట్టాలు మంజూరు చేయాలని డిమాండ్ చేయడం జరిగినది. కూటమి ప్రభుత్వం కార్పొరేట్ కంపెనీల కు ఒక్క రూపాయికే స్థలా లను కేటాయించడం, లూలు షాపింగ్ మాల్‌లకు ప్రభుత్వ స్థలాలను ఇవ్వడం, ప్రతి నియోజకవర్గం లో భూ బ్యాంక్ పేరుతో 50 వేల ఎకరాలను ప్రభుత్వ భూములను సేకరించడం జరుగుతున్నది. వీటిని సోలార్ కంపెనీకి, మరి కొన్ని కంపెనీలకు తక్కువ ధరలకే భూములు ఇవ్వడం జరుగుతున్నది . ఈ విధంగా కూటమి ప్రభుత్వం పేదల ఓట్లతో ఎన్నికలలో గెలిచి అధికారం లోనికి వచ్చి అర్హులైన నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వడానికి ప్రభుత్వం దగ్గర స్థలం లేదని చెప్పడం దుర్మార్గం ప్రభుత్వ వైఖరిని ప్రజల ందరూ పూర్తిగా వ్యతిరేకించడం జరుగుతున్నది. ఐఎఫ్‌టియు జిల్లా అధ్యక్షు లు ఏసురత్నం, ఐఎఫ్‌టియు నగర అధ్యక్షులు దావీద్, పిడిఎస్‌యు నగర కార్యదర్శి శంకర్, జిల్లా కమిటీ సభ్యులు రఘునాథరెడ్డి, రాందాస్, నాగరాజు తదితరులు మాట్లాడడం జరిగినది. ధర్నా కార్యక్రమం తర్వాత పది మందితో జిల్లా జాయింట్ కలెక్టర్ శివ నారాయణ శర్మకి గ్రీవెన్స్‌లో మెమోరాండంను ఇవ్వడం జరిగింది. ఐఎఫ్‌టియు కమిటీ సభ్యు లు నరసప్ప లక్ష్మినారాయణ, నాగభూషణం నాగ రత్న, సరోజమ్మ, జిలాన్ షేక్షావలి, ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.



కలెక్టరేట్ ఎదుట నిరసన వ్యక్తం చేస్తున్న ఐఎఫ్‌టియు నేతలు

# 79వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహిద్దాం

## 14 న సాయంత్రాని కల్లా ఏర్పాట్లు పూర్తి చేయాలి - ఇంచార్జి జిల్లా కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ

అనంతపురము కలెక్టరేట్ ఆగస్టు 11 ప్రభాతవార్త

15 న జిల్లా కేంద్రంలోని పోలీసు పరేడ్ గ్రౌండ్ నందు నిర్వహించే 79వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించడానికి సంబం ధిత శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని ఇంచార్జి జిల్లా కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ పేర్కొన్నారు.సోమవారం జిల్లా కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనం నందు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు మల్లిఖార్జునుడు,రామ్మోహన్‌ల తో కలసి ఈ నెల 15 న పోలీస్ పరేడ్ గ్రౌండ్ నందు నిర్వహించే 79వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ఏర్పాట్లకు సంబంధించి సంబంధిత శాఖ ల అధికారులతో సమన్వయ సమావేశము నిర్వహించచారు.ఈ సందర్భంగా ఇంచార్జి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 15 న జిల్లా కేంద్రంలోని పోలీసు పరేడ్ గ్రౌండ్ నందు నిర్వహించే 79వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించడానికి సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమానికి సంబంధించి అన్ని ఏర్పాట్లు పక్కాగా ఈ నెల 14 సాయంత్రాని కల్లా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. గ్రౌండ్ నందు బందోబస్తు, ట్రాఫిక్ నియంత్రణ, జెండా వందనం, కవాతు ఏర్పాట్లను పోలీస్ శాఖ, కార్యక్రమం నిర్వహణ పూర్తి చేయాలని, ప్రోటోకాల్ ను అనంతపురము ఆర్డీఓ చూడాలని, తహసీల్దార్ అనంతపురం వారు సీటింగ్ ఏర్పాట్లను తదితర ఏర్పాట్లు చేపట్టాలని సూచించారు. విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమ నిర్వహణ డిఈఓ,పి డి డిఆర్డీఏ చూడాలని, ప్రథమ చికిత్స కేంద్రం మరియు అత్యవసర వైద్య సేవల ఏర్పాట్లను చేయాలని డి యం హెచ్ ఓ ను ఆదేశించారు. మున్సిపల్ కమిషనర్ పెరేడ్ గ్రౌండ్ నందు పారిశుద్ధ్య నిర్వహణ, త్రాగునీటి ఏర్పాటు ఉండేలా చూడాలని, అగ్నిమాపక శాఖ వారు ఫైర్ సేఫ్టీ ఏర్పాట్లు చేయాలన్నారు.ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి పథకాల కు సంబంధించి 14 స్టాల్స్ ను ఏర్పాటు చేయదంజ రుగుతు ందన్నారు. వ్యవసాయం, ఉద్యానవన శాఖ ఏపీఎంఐపి, పశుసం వర్ధక శాఖ, మత్స్యశాఖ, చేనేత మరియు జౌళి శాఖ, పథక సంచాలకులు డిఆర్డిఏ వెలుగు, మెప్మా, మహిళా శిశు సంక్షేమ శా ఖ,అటవీ,విద్యుత్, రెవిన్యూ,రెడ్ క్రాస్,గిరిజన సంక్షేమ శాఖలు స్టాల్స్ ఏర్పాటు చేయాలని. స్వ చ్ఛ ఆంధ్ర పై మున్సిపల్ మరి యు పంచాయతీ శాఖ, వైద్య ఆరోగ్య శాఖ, వ్యవసాయ శాఖ, పథక సంచాలకులు డ్వామా, విద్యాశాఖ శకటాలను సంబం ధిత శాఖలు ఏర్పాటు చేయాల న్నారు. కమాండెంట్ యం సి సి వారు యం సి సి స్కౌట్ స్టూడెంట్స్ ను మొబిలైజ్ చేయాలని సూచించారు. జిల్లాలోని వివిధ శాఖలు సాధించిన ప్రగతి నివేదికను క్లుప్తంగా స్పీచ్ తయారీ, పబ్లిక్ అడ్రస్ సిస్టమ్ పర్యవేక్షణ సమాచార పౌర సంబం ధాల చేయాలని, నిరంతర పవర్ సప్లై ఉండేలా విద్యుత్ శాఖ అధికారులు చర్యలు తీసుకో వాలని సూచించారు. ఎవ్వరికి కేటాయించిన పనులను వారు సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు.ఈ సమావేశం నందు ఆర్డబ్ల్యుఎస్ ఎస్ఈ సురేష్, హౌసింగ్ పిడి శైలజ, డిటిసి వీర్రాజు, డిపిఓ నాగరాజు నాయుడు, జిల్లా గిరిజన సంక్షేమ, సాధికారత అధికారి శ్రీనివాసరావు, జిజిహెచ్ సూపరింటెండెంట్ డా.ఆత్మారావు, డిఈఓ ప్రసాద్ బాబు, ఎపిఎస్పిడిసిఎల్ ఎస్ఈ శేషాద్రిశేఖర్, శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న జిల్లా ఇన్చార్జి కలెక్టర్

# భారత రాజ్యాంగాన్ని కాపాడుకుందాం

## - స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా పీఠిక ప్రతిజ్ఞ - డివైఎఫ్ఐ నాయకులు

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 11 ప్రభాతవార్త

నగరంలోని కెఎస్ఆర్ ప్రభుత్వ జూనియర్ కాలేజ్‌లో స్వాతంత్రం దినోత్సవం సందర్భంగా రాజ్యాంగ పీఠిక ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బాలకృష్ణ, కసాపురం రమేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు తరిమెల గిరి మాట్లాడుతూ..ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్యం దేశంగా మన దేశం ఇన్ని సంవత్సరాలుగా (ఇంత కాలంగా) మనుగడ సాగించడానికి కారణం మన నాయకులు ఎంతో దూరదృష్టితో రచించిన భారత రాజ్యాంగమే కారణమని, ఈ విషయాన్ని రాజ్యాంగానికి హృదయమైన పీఠిక వివరిస్తుంది అని తెలిపారు. అలాగే పీఠికలో భారతదేశాన్ని ఎలా తీర్చిదిద్దుకోవాలనే విషయాన్ని సర్వసత్తాక సామ్యవాద లౌకిక ప్రజాస్వామ్య గణతంత్ర అనే భావనలతో వివరించడం జరిగిందనీ, రాజ్యాంగం భారతదేశ ప్రజలైన మనకు సామాజిక ఆర్థిక రాజకీయ న్యాయాన్ని, ఆలోచన విశ్వాసం ధర్మం ఆరాధనలో స్వాతంత్రాన్ని అలాగే అంతస్తులలోనూ అవకాశాల్లోనూ సమానత్వాన్ని చేకూ ర్చాలని చెబుతూ ప్రతి ఒక్కరిలో వ్యక్తి గౌరవాన్ని జాతీయ సమైక్యతను కాపాడి సౌభ్రాతృత్వాన్ని పెంపొందిం చుకోవాలన్నారు. బడుగు బలహీ నులకు రాజ్యాంగమే అండనీ, అలాంటి రాజ్యాంగాన్ని ప్రతి ఒక్కరు చదివి తమ హక్కులు, బాధ్యతలు తెలుసుకోవాలని, బాధ్యత గల పౌరులుగా తమ ఓటు హక్కు ద్వారా మెరుగైన ప్రభుత్వాన్ని ఎన్నుకోవాలనీ, భారత రాజ్యాంగం అవగాహనతోనే మెరుగైన పౌర సమాజం సాధ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ రాష్ట్ర నాయకులు నూరుల్లా సురేంద్రబాబు, విజయ్ తదితరులు పాల్గొన్నారు.




.ప్రతిజ్ఞ చేస్తున్న డివైఎఫ్ఐ నాయకులు

# ప్రతి పౌరుడు దేశభక్తిని కలిగి ఉండాలి

## దేశభక్తిని చాటి చెప్పేలా హర్ ఘర్ తిరంగా - ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ శివ్ నారాయన్ శర్మ

అనంతపురం కలెక్టరేట్ ఆగస్టు 11 ప్రభాతవార్త

సమాజంలోని ప్రతి పౌరుడు దేశభక్తిని కలిగి ఉండాలని, దేశభక్తిని చాటి చెప్పేలా హర్ ఘర్ తిరంగా కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ శివ్ నారాయన్ శర్మ తెలిపారు. సోమవారంఉదయంఅనంతపురం మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలోహర్ ఘర్ తిరంగా కార్యక్రమం లోభాగంగా నిర్వహించిన మోటార్ బైక్ ప్రదర్శన ర్యాలీని ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొని జెండా ఊపి ప్రారంభించారు.స్థానిక రోడ్లు, భవనాల శాఖ విశ్రాంతి అతిథి గృహం నుండి మోటార్ బైక్ ర్యాలీ బయలుదేరి సప్తగిరి సర్కిల్ మీదుగా టవర్ క్లాక్ వరకు కొనసాగింది. మున్సిపల్ కార్పొరేషన్ ఉద్యోగసిబ్బందితో పాటు వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, ఉద్యోగులు తదితరులు ర్యాలీలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అలాగే ఇన్చార్జ్ కలెక్టర్ శివ్ నారాయన్ శర్మ అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ సహార్ కూడాఎంతో ఉత్సాహంగామోటార్ బైక్ లనునడుపుతూఆహుతు లనుఉత్తే జపరిచారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి ఇంచార్జ్ కలెక్టర్ మాట్లాడుతూ 79 వ భారత స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా ఆగస్టు 2 నుండి 15 వరకు దేశవ్యాప్తంగా హర్ ఘర్ తిరంగా కార్యక్రమం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతున్నట్లు తెలిపారు. మనఅనంతపురం జిల్లాలో కూడా తిరంగా యాత్ర, తిరంగా సెల్ఫీలు, తదితర తిరంగా ప్రజా చైతన్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగానేడు మోటార్ బైక్ ర్యాలీ నిర్వహించ డంజరిగి ందన్నారు. ముఖ్యంగా హర్ ఘర్ తిరంగా అనేది తిరంగను ఇంటింటికి చేరతీసేందుకు ప్రజలను ప్రోత్సహిం చడానికి అలాగే భారతదేశస్వా తంత్రోద్యమ స్ఫూర్తిని నింపడానికి గుర్తుగా ఈకార్యక్రమాన్ని రూపొంది ంచడం జరిగిందన్నారు. వివిధ శాఖల ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా కార్యక్రమం జరుగుతున్నందున ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ విజయవంతం చేయాలని ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ శివ్ నారాయన్ శర్మ పిలుపు నిచ్చారు. అనంతరం టవర్ క్లాక్ వద్ద హర్ ఘర్ తిరంగా సెల్ఫీ పాయింట్‌లో ఫోటోలు దిగారు. ఈ కార్యక్రమంలో జిల్లా పర్యాటకశాఖ అధి కారి జయ కుమార్, ఇంచార్జ్ మున్సిపల్ కమిషనర్ రాజశేఖర్, ఈ ఈ లు షాకీర్, చంద్రశేఖర్, బి.ఎల్. నరసింహ, తదితరులు పాల్గొన్నారు.



బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న అధికారులు

# పిజిఆర్ఎస్‌కు వచ్చే ప్రజలతో జవాబుదారీగా వ్యవహరించి పిటీషన్లకు పరిష్కారం చూపండి - జిల్లా ఎస్పీ పి.జగదీష్

అనంతపురం, ఆగస్టు 11 ప్రభాతవార్త బ్యూరో

పిజిఆర్ఎస్‌కు వచ్చే ప్రజలతో జవాబుదారీగా వ్యవహరించి పిటీషన్లకు పరిష్కారం చూపండని జిల్లాఎస్పీ పి.జగదీష్ అధికారులకు సూచించారు. సోమవారం స్థానిక పోలీసు కాన్ఫరెన్స్ హాలులో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజల నుండీ 74 పిటీషన్లు స్వీకరించారు. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ఫిర్యాదుదారుల నుండి అర్జీలను స్వీకరించారు. అర్జీదారులతో ముఖాముఖి మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వారి ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించి వాటికి పరిష్కారం చూపారు. కుటుంబ కలహాలు, భర్త/అత్తారింటి వేధింపులు, భూ, ఆస్థి వివాదాలు, రస్తా తగాదాలు, తదితర సమస్యలపై ఫిర్యాదుదారులు స్వేచ్ఛగా విన్నవించుకున్నారు. వారి సమస్యలపై సంబంధిత పోలీసు అధికారులతో జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. ఫిర్యాదు అంశాలను పరిశీలించాలని, వాటి పూర్వాపరాలను విచారణ చేసి, ఫిర్యాదు అంశాలు వాస్తవాలైనట్లయితే చట్ట పరిధిలో తక్షణ చర్యలు చేపట్టాలన్నారు. సదరు పిటీషన్లపై తీసుకున్న చర్యలకు సంబంధించిన నివేది కను జిల్లా పోలీసు పోలీసు కార్యాలయానికి పంపాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీతో పాటు మహిళా విభాగం డీఎస్పీ మహ బూబ్ బాషా, తదితరులు పాల్గొన్నారు.



పిజిఆర్ఎస్‌కు వచ్చిన వారి సమస్యలను వింటున్న జిల్లా ఎస్పీ జగదీష్

# ఆస్తులను కబ్జా చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి

## - బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ ఐక్యవేదిక నాయకులు

అనంతపురం కల్చరల్, ఆగస్టు 11 ప్రభాతవార్త

అధిక వడ్డీలకు పాల్పడుతూ.. ఆస్తులను కబ్జా చేస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ ఐక్యవేదిక నాయకులు డిమాండ్ చేశారు. అనంతపురంలోని సాయి నగర్ 5వ క్రాసులో అస్రా కంటి క్లినిక్ భవనం విషయంలో తాకట్టు కోసం తమకు డబ్బులు ఇచ్చి, భవనం ఆస్తి తమదేనని భార్యాభర్తలు రాజకీయం చేస్తున్నారని బాధితురాలు భారతి తెలపడంతో సోమవారం నగరంలోని అంబేద్కర్ విగ్రహం నుంచి ఎస్పీ కార్యాలయం వరకు బాధితులతో కలిసి ఐక్యవేదిక నాయకులు ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ఏదైనా సమస్య వచ్చినప్పుడు నాయకులు సమయనం పాటించి, ఇరుపక్షాల వాదనలు విని న్యాయం వైపు నిలబడాల్సిన బాధ్యత పార్టీ, సంఘాల నాయకులపై ఉంటుందన్నారు. జిల్లా ఎస్పీ విచారణ చేసి తమకు న్యాయం చేయాలని భాధితురాలు భారతి కోరారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు భాస్కర్‌బాబు, ఈడిగ సంఘం జిల్లా అధ్యక్షులు సురేంద్ర, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డీకే రామలింగం, ఎస్సీ జనసంఘం జాతీయ అధ్యక్షులు దాసగానపల్లి కుళ్లాయప్ప, ఆది, ఏఐఎస్‌బీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాపిరెడ్డిపల్లి పృథ్వీ, జీవీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మల్లికార్జున నాయక్, రేణుకాయల్లమ్మ సొసైటీ అధ్యక్షులు నాగేష్ తదితరులు పాల్గొన్నారు.



నిరసన వ్యక్తం చేస్తున్న ఐక్య వేదిక నాయకులు

### ఢిల్లీలో జరగబోయే స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ఎన్నికైన ఎన్ఎస్ఎస్ విద్యార్థులు

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 11 ప్రభాతవార్త

ప్రభుత్వ కళాశాల (స్వయం ప్రతిపత్తి), అనంతపురము అర్థశాస్త్రంలో తృతీయ సంవత్సరము చదువుతున్న ఎస్.సుమియా, ఎన్ఎస్ఎస్ (యూనిట్5) ఢిల్లీలో జరగబోయే స్వాతంత్ర్య దినోత్సవం కార్యక్రమంలో భాగస్వా మ్యం కావడానికి ఎంపిక కావడం జరిగింది. కళాశాల నుంచి ఎంపిక కాబడిన విద్యా ర్థినికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పద్మశ్రీ ఎన్ఎస్ఎస్ పి.ఓ డాక్టర్ బాలాజీ నాయక్, డాక్టర్ జయలక్ష్మి, సోమశేఖర్, డాక్టర్ సుధాకర్ అభినందించారు.



విద్యార్థులను అభినందిస్తున్న కళాశాల ప్రతినిధులు

### కమ్మూరు, అరవకూరు గ్రామాల్లో పర్యటించిన ఫారెస్ట్ అధికారులు

కూడేరు, ఆగస్టు 11 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని కమ్మూరు, అరవకూరు గ్రామాల్లో అటవీశాఖ అధికారులు పర్యటించి "కలకలం రేపుతున్న చిరుతల సంచారం"అనే కథనం వార్త దినపత్రికలో వచ్చిన విషయమై ఆయా గ్రామస్తులతో కలిసి వివరాలు సేకరించారు.ఫారెస్ట్ అధికారుల పర్యటనలో భాగంగా గ్రామస్తులకు ఎక్కడైనా చిరుత సంచరిస్తున్నట్టు కనపడినా ఏమైనా జంతువుల్ని చంపినా మాకు వెంటనే సమాచారం అందచేయాలని తెలుపుతూ గ్రామస్తులుమా మరియు పొలాల్లోకి వెళ్లే రైతులు అప్రమత్తంగా ఉండాలని ఫారెస్ట్ అధికారిణి నీలవేణి వారికి సూచించారు.

### సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే

బుక్కరాయసముద్రం, ఆగస్టు 11 ప్రభాతవార్త

బుక్కరాయసముద్రం మం డలం చెన్నంపల్లి గ్రామానికి చెంది న సాకే ఆదినారాయణ అనారోగ్యంతో బాధ పడుతుండగా వారికి సోమవారం సింగనమల నియోజ కవర్గం ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ , టిడిపి తెలుగు రైతు ఉపాధ్య క్షుడు ఆధ్వర్యంలోసీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను చెన్నంపల్లి గ్రామానికి చెందిన సాకి ఆదినారాయణ కు 7 లక్షల రూపాయల చెక్కులను అందజేయడం జరిగినది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధికి ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్న పేదలకు భరోసా ఇవ్వడాం చాలా సంతోషంగా ఉందన్నారు. పేదలను ఆర్థికంగా ఆదుకుంటున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు చింతమని చిన్న నల్లప్ప, చింతాకు కిట్టన్న, వడ్ల ఈశ్వరయ్య, ఉడుముల నాగప్ప, పెద్దన్న, వెంకటప్ప, రాము, తిరుపతయ్య, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ

### ఇది ఏ కార్యాలయం...?

నార్పల, ఆగస్టు 11, ప్రభాతవార్త

మండల కేంద్రంలోని స్థానిక మేజర్ గ్రామపంచాయతీ కార్యాల యం భవనానికి పేరు లేకపోవ డం విశేషం. నార్పల నడిబొడ్డు లో ఉన్నటు వంటి పంచాయతీ కార్యాలయంలోకి అనేకమంది తమ సమస్యల నిమిత్తం వచ్చి వెళ్తుం టారు. గతంలో కార్యాలయం భవనానికి పెయింటింగ్‌తో భవనం మీద కార్యాలయం పేరు ఉండేది. భవనానికి నూతన పెయింటింగ్ వేయించడంతో ఆ కార్యాలయం పేరు కనిపించడం లేదు. చాలా నెలల నుంచి ఇంటి పన్నులు చెల్లించడానికి వచ్చిన ప్రజలు కార్యాలయం పేరు లేక " ఇది ఏ కార్యాలయం " అంటూ ఇబ్బంది పడాల్సిన పరిస్థితి ఏర్పడిం ది. కావున అతి త్వరగా కార్యాలయం భవనా నికి పెయింటింగ్‌తో పేరు రాపించవలసినదిగా పంచాయతీ కార్యదర్శిని స్థానిక ప్రజలు కోరుకుంటున్నారు.



పేరు కనిపించని పంచాయతీ కార్యాలయం

### సిపిఐ జిల్లా మహా సభలను విజయవంతం చేయండి

#### - సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు డి.చిన్నప్ప యాదవ్

శింగనమల, ఆగస్టు 11 ప్రభాతవార్త

.ప్రజా సమస్యల పరిష్కారానికి పేదలకు అండగా నిరంతరం ఉద్యమాలు చేసే భారత కమ్యునిస్టు పార్టీ ఈ నెల 12, 13 తేదీల్లో జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న 25వ సిపిఐ జిల్లా మహా సభలను విజయవంతం చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు డి.చిన్నప్ప యాదవ్ పిలుపుని చ్చారు. సోమవారం మండల కేంద్రంలోని సిపిఐ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన పత్రికా సమావేశంలో వారు మాట్లాడుతూ.. జిల్లా కేంద్రంలోని ఆర్ట్స్ కాలేజీ గ్రౌండ్‌లో ఉదయం 10:30 గంటల నుంచి పెద్ద ఎత్తున ర్యాలీతో బయల్దేరి కెఎస్ఆర్ కాలేజీ వద్ద బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ హాజరవుతారన్నారు. కావున మండల వ్యాప్తంగా ఉన్న సిపిఐ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి రావాలన్నారు. ఈసమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి మధు యాదవ్, సహాయ కార్యదర్శి చేనేత మధు, వెంకటరాముడు, రామాంజినేయులు, బాల్‌రెడ్డి, పెద్దన్న, ఆదెన్న, రమణయ్య, ముత్యాలు తదితరులు హాజరయ్యారు.



మాట్లాడుతున్న సిపిఐ నాయకులు

### గిరిజనల చైతన్యంపై దష్టి సారించండి

#### -డిటిడబ్ల్యుఓకు ఈటిఎఫ్ అధ్యక్షుడు వెంకటరామయ్య వినతి

అనంతపురం ఆగస్టు11 ప్రభాతవార్త

జిల్లాలోని అణగారిన గిరిజనల చైతన్యం పెంపొందించి ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి చెందడానికి కృషి చేయాలని డిటిడబ్ల్యుఓకు ఉమ్మడి జిల్లాల ఎకలవ్య ట్రైబల్ ఫెడరేషన్ (ఈటిఎఫ్) జిల్లాఅధ్యక్షుడు విజ్ఞప్తి చేశాడు. సోమవారం గిరిజన సంక్షేమ అధికారి(డిటిడబ్ల్యుఓ) ఎం.శ్రీనివాసరావును ఆయన కలిసి ఈ నెల 9న ప్రపంచ ఆదివాసుల గిరిజన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించినందుకు శాలువ కప్పి సన్మానించి ఈటిఎఫ్ తరపున అభినం దనలు తెలియజేశాడు. అనంతరం ఈటిఎఫ్ అధ్యక్షుడు మాట్లాడుతూ గిరిజ నల సంక్షేమం కోసం ప్రభుత్వం మంజూరు చేస్తున్న నిధులను కరువు జిల్లాల్లో అణగారిపోతున్న గిరిజనలకు సకాలంలో పథకాలను అమలు చేసి ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి చెందడానికి తగు చర్యలు తీసుకోవాలని కోరాడు. అలాగే గిరిజనలు ఎదుర్కొంటున్న పలు ఆర్థిక, సామాజిక సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లాడు. దీనికి డిటిడబ్ల్యుఓ సానుకూలంగా స్పందిస్తూ ప్రభుత్వం తరపున తన శక్తివంచన మేరకు గిరిజనుల అభివృద్ధికి సహకరిస్తానని హామి ఇచ్చారన్నాడు. ఈ కార్యక్రమంలో ఈటిఎప్ నాయకులు గుజ్జల రాము, దేవరకొండ చంద్రప్ప, గుజ్జల రాజు, బ్రహ్మయ్య, సోమశేఖర్, వీరా తదితరులు పాల్గొన్నారు.



గిరిజనశాఖాధికారిని సన్మానిస్తున్న ఈటిఎఫ్ నాయకులు

### సమస్యలు పరిష్కరించాలంటే నిధులు మంజూరు చేయాలి

నార్పల ఆగస్టు 11, ప్రభాతవార్త

మండల కేంద్రంలోని స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో 17 గ్రామ పంచాయతిలకు 15వ ఆర్థిక సంఘం మరియు సాధారణ నిధులు రాలేదాని గ్రామ సర్పం చులందరూ సోమవారం తాసిల్దార్ కి వినతి పత్రాన్ని అందజే శారు. ఈ సందర్భంగా సర్పం చులు మాట్లాడుతూ..గ్రామ పంచాయతీలలో చాలా సమస్యలు ఉన్నాయన్నారు. ఈ సమస్యల న్నీ తీర్చాలంటే నిధుల అవసరమన్నారు. ఇదివరకె ఎండాకాలంలో నీటి సమస్యలు ఉన్నచోట సర్పంచులు తమ సొంత నిధులుతో లక్షల రూపాయల ఖర్చు చేసి సమస్యలను పరిష్కరించా మన్నారు. అంతేకాక ప్రస్తుతము వర్షాకాలం కనుక పారిశుద్ధ్యము మరియు దోమల నివారణ మొదలగు సమస్యలు పరిష్కరించాలంటే నిధులు కావాలన్నారు. త్రాగునీరు, పారిశుద్ధం, వీధిలైట్లు, క్లాప్ మిత్రల యొక్క వేతనాలు చెల్లింపులు ఈ సమస్యలన్నీ పరిష్కరించాలంటే త్వరగా గ్రామ పంచాయ తీలకు రావలసిన 15వ ఆర్థిక సంఘం నిధులు, సాధారణ నిధులు మరియు సర్పంచ్ యొక్క గౌరవ వేతనాలను చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు సాకే రామాంజనేయులు, కుల్లాయి రెడ్డి,కుల్లాయప్ప, నాగన్న, రాము, నాగార్జున మరియు శివయ్య తదితరులు పాల్గొన్నారు.



వినతి పత్రాన్ని అందజేస్తున్న గ్రామ సర్పంచులు

### అలరించిన బాలకృష్ణులు, గోపికలు

అనంతపురం కల్చరల్, ఆగష్టు 11 ప్రభాతవార్త

అవోపా మహిళా విభాగం ఆధర్వంలో సోమవారం అవోపా కార్యాలయంలో కృష్ణ జన్మాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా అవోపా మహిళా విభాగం ప్రెసిడెంట్ గూడూరు అనురా ధజనరల్ సెక్రె టరీ బి గీత కుమారి కన్వీనర్ కాకుమాని చంద్రకళ ఉమెన్ ఎంపవర్మెంట్ లీడర్ మేడా కృష్ణవేణి వైస్ ప్రెసిడెంట్ సర్వశెట్టి సంధ్య తబ్జుల శిరీష హరిత సుజాతమ్మ శ్రీదేవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అనురాధ మాట్లాడుతూ మహిళా విభాగ ఆధరంలో అనేక కార్యక్రమాలు చేపడుతున్నాము అందులో భాగంగా కృష్ణాష్టమి వేడుకలను నిర్వహిస్తున్నామన్నారు. చిన్నారి కృష్ణులు, గోపికలు బుడిబుడి నడకలతో హాలులో తిరగాడుతూ అందరిని ఆనంద పరశులను చేశారు. కార్యక్రమంలో దాదాపు 130 మంది బాల రాధాకృష్ణులకు, దుస్తులు గోపికలకు బహుమతులు, పంపిణీ చేశారు కార్యక్రమంలో జిల్లా ప్రెసిడెంట్ వెంకటేష్ బాబు సెక్రెటరీ జయంతి సత్య రామ్ పట్టణ అవపా ప్రెసిడెంట్ వైశ్య హాస్టల్ ప్రెసిడెంట్ మేడ రామనాథ్ పట్టణ ప్రెసిడెంట్ ప్రసాద్ సెక్రెటరీ విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.



కృష్ణుని వేష ధారణలో చిన్నారులు


### ఆర్టీసి డ్రైవర్‌పై మహిళ దాడి

#### - ఖండించిన ఎంప్లాయీస్ యూనియన్

అనంతపురం ఆగస్టు11 ప్రభాతవార్త

నగరంలోని నడిమివంక వద్ద బస్సును ఆపకుండా వెళ్లాడన్న కోపం బైక్‌పై వెళ్లి బస్సుకు అడ్డంపెట్టి కళ్యాణదుర్గం డిపో బస్సు డ్రైవర్‌పై ఓ మహిళ సోమవారం దాడి చేసింది. ఈ సందర్భంగా బస్సును ఎందుకు ఆపలేదంటూ ఆవేశంతో డ్రైవర్‌ను నిలదీయడమే కాకుండా తీవ్ర ఆగ్రహానికి గురై డ్రైవర్‌పై చేసుకుంది. దీంతో డ్రైవర్ ట్రాఫిక్ ఎక్కువగా వున్నందున ఎక్కడ పడితే అక్కడ ఆపలేమని, నిర్ధేశిం చిన బస్సు స్టాప్‌ల వద్దే వుండాలంటున్నా వినకుండా మహిళ ఆగ్రహా ం వ్యక్తం చేస్తూ డ్రైవర్‌పై చేయి చేసుకుంది. దీంతో డ్రైవర్ పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి దాడి చేసిన మహిళపై ఫిర్యాదు చేశాడు.

**-దాడిని ఖండించిన ఎంప్లాయీస్ యూనియన్:** డ్రైవర్‌పై దాడి చేయడాన్ని ఎంప్లాయీస్ యూనియన్ తీవ్రంగా ఖండించింది. దాడికి పాల్పడ్డ మహిళపై పోలీసులు కఠిన చర్యలు తీసుకుని భవిష్యత్‌లో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని ఆర్టీసి ఎంప్లాయీస్ యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆర్.వి.రెడ్డి, పి.ఎస్.ఖాన్‌లో సోమవారం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.



డ్రైవర్‌పై దాడికి పాల్పడుతున్న మహిళ

### శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలకు ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీకి ఆహ్వానం

శింగనమల, ఆగస్టు 11 ప్రభాతవార్త

త్రైతజిద్దాంతం-ప్రబోద సేవా సమితి హిందూ జ్ఞాన వేదిక కల్లూరు కమిటీ వారి ఆధ్వర్యంలో ఆగస్టు 16 నుంచి 20వ తేది వరకు గార్లదిన్నె మండలం కల్లూరు గ్రామంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు నిర్వహిస్తున్నట్లు ఈ కార్యక్రమానికి శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీని జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యా లయంలో కలిసి ఆమెను ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో త్రైత సిద్దాంతం ప్రబోధ సేవా సమితి హిందూ జ్ఞాన వేదిక కల్లూరు కమిటీ అధ్యక్షులు శివరామప్రసాద్, సభ్యులు చిరంజీవి, నరేష్, సుధాకర్, భాస్కర్‌రెడ్డి, నార్యనారాయణ రెడ్డి, రామకృష్ణ, నల్లప్ప తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీకి ఆహ్వాన పత్రిక అందజేస్తున్న దృశ్యం

**PUBLIC NOTICE**

Under the instruction from my client B.Sanjappa S/o Aluru Peddana, Hindu, Aged-54 years, Door No.2/109/1, NGO Colony, Aluru, Kurnool District, I am issuing the following notice to the General Public that on 10/06/2025, my client has lost his original sale deed bearing document No.968/2005 dated: 14/07/2005 of SRO, Alur while he was going in Auto from APSRTC Bus Stand, Guntakal to the Gopal Xerox center, Guntakal. Subsequently, on 10.06.2025 my client lodged a police complaint before the One Town Police station, Guntakal who issued Non-Traceable Certificate dt. 06-08-2025. Hence, this public notice is issued calling upon the general public to hand over the above said original sale deed to my below mentioned address, if anyone finds that document. It is also notice issued to one and all that any claims, charges, sale agreements, court attachments, deposits, any disputes etc., shall be informed to the address mentioned below in writing within 10 days from the date of issue of this notice otherwise, objections raised later will not be accepted and the same shall not bind on my client in this regard.

**Schedule property**

Plot No.43, situated in Sy No.742A, of Aluru Grama Panchayath, under the jurisdiction of Aluru Sub-registration District, Kurnool Registration District with the following particulars.

**Boundaries:** North: Plot No.38, South: Road, East: Plot No.44, West: Plot No.42

**Measurements:** East-west:33 ft. or 9.90 mts.; North-south :39.5 ft. or 11.85 mts.; Extent of 1303.5 Sq. Feets or 121.099 Sq.Mts or 145.2 Sq yards.

**Md. Baba Tazuddin, Advocate,**
D.No.8/299, Mominabad Street, Guntakal-515801, Anantapuram Dist., A.P, Cell No-9849093646

04ATP11_04ATP11.qxd 11-08-2025 PM 11:14 Page 1



# ఈ నెల 14న అన్నదాత సుఖీభవకు సంఘీభావంగా ట్రాక్టర్ ర్యాలీ

## - మీడియా సమావేశంలో ఎమ్మెల్యే కందికుంట

కదిరి, ఆగస్టు 11 ప్రభాతవార్త

ఈ నెల 14న అన్నదాత సుఖీభవ పథకం అమలుకు సంఘీభావంగా రైతులకు మద్దతుగా ట్రాక్టర్‌ర్యాలీ నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ పేర్కొన్నారు. సోమవారం స్థానిక ఆర్‌అండ్‌బి అతిథి గృహంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే వెంకట ప్రసాద్ మాట్లాడుతూ.. అన్నదాత సుఖీభవ పథకం కింద కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వంతో కలిపి రూ.20వేలు అందజేస్తుందని, అందులో భాగంగా మొదటి విడత కింద అర్హులైన ప్రతి రైతుకు రూ.7వేలు ఖాతాల్లో జమా చేయడం జరిగిందన్నారు. ఇందుకు సంఘీభావంగా రైతన్నలతో కలిసి మదనపల్లి రోడ్డులోని పివిఆర్ ఫంక్షన్ హాల్ నుంచి 14వ తేది ఉదయం 11 గంటలకు ట్రాక్టర్ ర్యాలీనిర్వహిస్తున్నామని ఇందులో నియోజకవర్గంలోని రైతులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. వైసిపి అధినేత జగన్ సూపర్ సిక్స్ పథకాల అమలు గురించి రీ కాల్ బాబు షూరిటీ, బాబుషూరిటీ–మోసం గ్యారెంటీ అని మాట్లాడుతున్నారని, ఈ కార్యక్రమంపై వైసిపి నాయకులు, కార్యకర్తలు గ్రామాల్లోకి వెళ్లి ప్రజలకు చెప్పాలని, ఆ పార్టీ అధినేత చెబితే ఆ పార్టీ నాయకులు కేవలం ఫోటోలు దిగి తిరుగుముకం పట్టే పరిస్థితి నెలకొన్నాయన్నారు. ప్రజల్లోకి వెళ్లే దమ్ము, ధైర్యం లేక వైసిపి నాయకులు, కార్యకర్తలు వెనకడుగు వేస్తున్నారన్నారు. భారత దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ఆంధ్రప్రదేశ్‌లో అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకి దక్కిందన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి హామీని రాష్ట్రంలో ఆర్థిక లోటు ఉన్నప్పటికీ అమలు చేస్తున్నామన్నారు. అర్హులైన ప్రతి పేదవారి కి సంక్షేమ పథకాలు అందాలన్న ఉద్దేశ్యంతో కలిసి పని చేయాలన్న ఆలోచన తో ముందుకు పోతున్నామని స్పష్టం చేశారు. ఈ కార్యక్ర మంలో టీడీపీ పట్టణ అధ్యక్షులు డైమండ్ ఇర్ఫాన్, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పవన్‌కుమార్‌రెడ్డి, మాజీ మహిళా కమిషన్ సభ్యులు పర్వీన్‌భాను, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్

# ఆపద సమయంలో ఆదుకుంటున్న సీఎం రిలీఫ్‌ఫండ్ - ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

శింగనమల, ఆగస్టు 11 ప్రభాతవార్త

ఏదైనా ప్రమాద వశాత్తు సంఘటన జరిగితే ఆపద సమయంలో సీఎం రిలీఫ్ ఫండ్ పేద ప్రజలను ఆదుకుంటుందని ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ పేర్కొన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ పరిధిలోని పేదలకు 23,98,490 రూపాయలు 11వ విడత సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్న పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా భరోసా ఇవ్వడం చాలా సంతోషకరమని, పేదలను ఆర్థికంగా ఆదుకుంటున్న సీఎం చంద్రబాబు నాయుడుకి ఆమె ధన్యవాదాలు తెలిపారు.



చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

# సుపరిపాలన కాదు చంద్రబాబుది స్వపరిపాలన

## - సూపర్‌సిక్స్ పథకాలను తక్షణమే అమలు చేయాలి

## - వైఎస్ఆర్‌సిపి నియోజకవర్గ సమన్వయ కర్త సాకే శైలజానాథ్

శింగనమల, ఆగస్టు 11 ప్రభాతవార్త

రాష్ట్రంలో జరుగుతున్నది సుపరిపాలన కాదు చంద్రబాబు స్వపరిపాలన అని వైఎస్ఆర్‌సిపి నియోజకవర్గ సమన్వయ కర్త సాకే శైలజానాథ్ పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రంలో వైఎస్ఆర్‌సిపి మండల కన్వీనర్ పూల ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన బాబుషూరిటీ మోసం గ్యారెంటీ కార్యక్రమానికి నియోజకవర్గ సమన్వయ కర్త సాకే శైలజానాథ్, తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే పెద్దారెడ్డి, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సాకే శైలజానాథ్ మాట్లాడుతూ..ఎన్నికల సమయంలో ఓటు కోసం అనేక హామీలు ఇచ్చి కూటమి ప్రభుత్వం ఏర్పడి ఒకటిన్నర సంవత్సర కాలం గడుస్తున్నా ప్రజా సంక్షేమాన్ని, అభివృద్ధిని పట్టించుకోకుండా హామీలను నెరవేర్చకుండా రాష్ట్ర ప్రజలను నారా చంద్రబాబునాయుడు మోసం చేస్తున్నారని విమర్శించారు. వెంటనే సూపర్‌షిక్స్ పథకాలను అమలు చేయాలన్నారు. అనంతరం తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఏ వర్గా నికి న్యాయం జరగడం లేదని వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి హయాంలో జరిగిన సంక్షేమాన్ని, అభివృద్ధిని గుర్తుచేస్తూ ప్రస్తుత ప్రభుత్వంలో జరుగుతున్న మోసాన్ని ప్రజలకు తెలియజేసినట్లు ఆయన తెలిపారు. అనంతరం జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ మాట్లాడుతూ.. రాష్ట్రంలో ప్రజలందరూ వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలన కోసం ఎదురు చూస్తున్నారని, ప్రస్తుతం టిడిపి నేతలు ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆడబిడ్డ నిధి అమలు చేయాలంటే రాష్ట్రాన్ని అమ్మాలని పేర్కొంటున్నారని, హామీ ఇచ్చే సమయంలో వారికి తెలియదా అని ఓట్ల కోసమే తప్పుడు హామీలు ఇచ్చారని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్‌సిపి రాష్ట్ర నాయకులు నార్పల సత్యనారాయణరెడ్డి, డిసిఎంఎస్ మాజీ డైరెక్టర్ బొమ్మనశ్రీరామిరెడ్డి, వైసిపి రాష్ట్ర నాయకులు తరిమెల వంశీగోకుళ్‌రెడ్డి, మాజీ సమన్వయ కర్త ఎం.వీరాంజినేయులు, బండి లలితా కళ్యాణి, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు నాయక్, జడ్పిటిసి నీలం భాస్కర్, ఎంపిపి యోగేశ్వరి, ఎన్‌వి.నారాయణ, పరందామరెడ్డి, ముచ్చుకోట శ్రీకాంత్‌రెడ్డి, తరిమెల భాస్కర్‌రెడ్డి, ఎల్. రాజు, దుద్దుకుంట భాస్కర్‌రెడ్డి బంగారు ఆలీ, నాగవర్ధన్‌రెడ్డి, గురురెడ్డి, లోలూరు నల్ల పరెడ్డి పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరయ్యారు.



వైఎస్ఆర్ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న వైఎస్ఆర్‌సిపి నేతలు



కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరిస్తున్న సాకే శైలజానాథ్

# నిధుల దుర్వినియోగ పంచాయితీ తేల్చండి..!

## : యాడికి పంచాయతీ నిధుల దుర్వినియోగంపై సీపీఐ నాయకుల ఫిర్యాదు

## : మండల స్థాయిలో స్పందన కరవైందని జిల్లా స్థాయి అధికారుల వద్ద ఏకరువు

యాడికి(తాడిపత్రి), ఆగస్టు 11, ప్రభాతవార్తః యాడికి మేజర్ పంచాయతీకి చెందిన 15వ ఆర్థిక సంఘం నిధుల దుర్వినియోగ ఆరోప ణలపై విచారణ చేపట్టి, వాస్తవ పంచాయితీని బహిర్గత పరచమంటూ మండల సీపీఐ నాయకులు సోమవారం జిల్లా స్థాయి ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఫిర్యాదు చేశారు. వివిధ పత్రికల్లో ఆధారాలతో సహా పంచాయతీ నిధుల దుర్వినియోగంపై కథనాలు వస్తున్నప్పటికీ మండల స్థాయి అధికారుల్లో చలనం లేదని, తాము కూడా జులై 23న ఎంపీడీవో వీర్రాజుకు ఫిర్యాదు చేసినా ప్రయోజనం లేదని వారు జిల్లా అధికారులకు వివరించారు. ప్రత్యేక అధికారితో విచారణ చేపడుతున్నట్లు, ఆ విచారణ నివేదిక ప్రకారం ఉన్నతాధికారులు చర్యలు తీసుకుంటారని ఎంపీడీవో చెప్పినా ఇప్పటి వరకు ఏమి చర్యలు తీసుకున్నారో తెలపడం లేదని సీపీఐ నాయకులు జీపీఆర్ఎస్‌లో జిల్లా అధికారులకు ఫిర్యాదు చేశారు. తాగునీటి సమస్యల పరిష్కారానికి రూ. లక్షలు నిధులు పనులు చేయకుండా కాజేసి నట్లు ఆరోపణలున్నాయని, నిధులు ఖర్చు చేసింటే పిన్నేపల్లి గ్రామస్థులు తాగునీటి కోసం రోడ్డెక్కి ఆందోళనలు ఎందుకు చేస్తారని, ట్యాంకర్లతో నీటిని ఎందుకు సరఫరా చేస్తున్నారనే విషయాలపై విచారణ చేపట్టాలని వారు ఎంపీడీవోకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నట్లు డీపీవోకు వివరించారు. పిన్నేపల్లికి ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేస్తున్నారంట నిధుల వినియోగ ప్రయోజనం ఏమైనట్లని వారు జిల్లా అధికారులతో ఏకరువు పెట్టారు. పనులు చేయకనే బిల్లులు చెల్లించినట్లయితే అందుకు కారకులైన అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు అధికారులతో పేర్కొన్నారు. అలాగే యాడికి పంచాయతీకి ఆదాయ వనరుగా ఉన్న గొర్రెల విక్రయ సంతను కొందరు వ్యక్తులు వేలం ద్వారా కాకుండా సొంతంగా నిర్వహిస్తూ పంచాయతీ ఆదాయానికి గండి కొడుతున్నారని, వారి స్వార్థం కోసం పంచాయతీకి రావాల్సిన ఆదాయంతో తమ జేబులు నింపుకుంటున్నారని జిల్లా అధికారులకు వారు ఫిర్యాదు చేశారు. పంచాయతీకి నిధుల కొరత రావడంతో కార్మికులు కూడా చెత్తసేకరణ సక్రమంగా నిర్వహించలేకపోతున్నారని, దశాబ్దాలుగా ఆనవాయితీ వస్తున్న గొర్రెల సంత వేలం నిర్వహించాలని, తద్వారా గొర్రెల అమ్మకం, కొనుగోళ్లు జరిగేలా చూసి పంచాయతీ ఆదాయాన్ని పెంచేలా చర్యలు తీసుకోవాలని వారు జిల్లా అధికారుల దృష్టికి తీసుకొనిపోయారు. యాడికి పంచాయతీ సమస్యలను జిల్లా అధికారుల దృష్టికి తీసుకొని పోయిన వారిలో సీపీఐ నాయకులు రాముడు,బండారు రాఘవ, శివశంకర్, నబిరసూల్ తదితరులు ఉన్నారు.



పీజీఆర్ఎస్‌లో డీపీవోకు ఫిర్యాదు చేస్తున్న సీపీఐ నాయకులు

# ఆర్డీటి సేవలకు సహకరించాలని

( మొదటి పేజీ తరువాయి ) మూడు నెలల కిందట తాజా దరఖాస్తును సమర్పించ్చిదన్నారు. ఈ నేపథ్యంలో సదరు దరఖాస్తును పారిశీలించి సానుకూలమైన నిర్ణయం తీసుకోవాలని వారు అమిత్ షాను కోరారు. అనంతపురం జిల్లాతో పాటు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో అత్యంత మారుమూల ప్రాంతాల్లో ఆర్డీటీ విశేష సేవలందిస్తోందని వారు పేర్కొన్నారు. అలాంటి సంస్థ కార్యకలాపాలు మరింత విస్తృతం కాగలిగితే పేదలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. రాజకీయాల మరకలంటని ఆర్డీటీ లాంటి స్వచ్ఛంద సంస్థలను ప్రోత్సహించాలని వారు విజ్ఞప్తి చేశారు. తెలుగుదేశం ప్రజా ప్రతినిధుల బృందం విజ్ఞప్తిని సానుకూలంగా పరిశీస్తామని వారంలోపు తగిన నిర్ణయం తీసుకుంటామని హోంమంత్రి అమిత్ షా వారికి హామీ ఇచ్చారు. కేంద్ర హోంమంత్రిని కలిసిన వారిలో ఎంపీలు లావు శ్రీ కృష్ణదేవరాయులు, సాన సతీష్ బాబు, బికె పార్థసారథి, అంబికా లక్ష్మినారాయణ, ఎమ్మెల్యేలు కాలవ శ్రీనివాసులు, పరిటాల సునీతమ్మ, అమిలినేని సురేంద్రబాబు, దగ్గుబాటి ప్రసాద్, ఎమ్.ఎస్. రాజు, ధర్మవరం టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ తదితరులున్నారు. అంతకుముందు ఉమ్మడి అనంతపురం జిల్లా ఎమ్మెల్యేలు, ఎంపీలు ప్రత్యేకంగా కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడుని కలిసి ఆర్.డి.టికి ఎఫ్‌సిఆర్‌ఏ లైసెన్స్ ఇప్పించే విషయాన్ని, కేంద్ర మంత్రి అమిత్ షాతో చర్చించే విషయాన్ని, ఆర్డిటి చేస్తున్న సేవా అభివృద్ధి కార్యక్రమాలను చర్చించారు.

# డీఎస్‌డబ్ల్యూవోగా దామోదర్‌రెడ్డికి పదోన్నతి

## పదోన్నతిపై అన్నమయ్య జిల్లాకు బదిలీ - ఉత్తర్వులు జారీ చేసిన సోషల్ వెల్ఫేర్ డైరెక్టర్

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 11 ప్రభాతవార్త

అనంతపురం డివిజన్ అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్‌గా పనిచేస్తున్న సి.దామోదర్‌రెడ్డికి జిల్లా సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ (డీఎస్‌డబ్ల్యూవో)గా పదోన్నతి కల్పించి అన్నమయ్య జిల్లాకు బదిలీ చేస్తూ ఆ శాఖ డైరెక్టర్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఆయన ఒకటి, రెండు రోజుల్లో రిలీవ్ అయ్యి నూతన స్థానంలో జాయిన్ కానున్నారు. ఈసందర్భంగా ఆయనకు సోషల్ వెల్ఫేర్ అధికారులతో పాటు వార్డెన్లు, ఇతర శాఖల ఉద్యోగులు, శుభాకాంక్షలు తెలియ జేశారు. అలాగే పలువురు వెల్ఫేర్ అసిస్టెంట్లు సన్మా నం చేశారు. ఈ సందర్భంగా ఆయన వార్తతో మాట్లాడుతూ...ఉమ్మడి అనం తపురం జిల్లాలో దాదాపు పదిన్నర సంవత్సరాలు పనిచేశానని, పదోన్న తిపై మరొక జిల్లాకు వెళ్తున్నందుకు కొంచెం బాధగావుంది. భవిష్యత్‌లో అవకాశం వస్తే అనంతపురం జిల్లాకు వస్తానని, తనకు ఇప్పటి వరకు సహకరించిన సోషల్ వెల్ఫేర్ జిల్లా, డివిజన్ అధికారులు, జిల్లా, డివిజన్ కార్యాలయాల ఉద్యోగులు, వార్డెన్లు, వెల్ఫేర్ అసిస్టెంట్లు, ప్రజా సంఘాల నాయకులు, పాత్రికేయులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము.

**డీఎస్‌డబ్ల్యూవో దామోదర్‌రెడ్డి ఉద్యోగ ప్రస్థానం :** ఉమ్మడి అనంతపురం జిల్లా పెనుకొండ సమీపంలో ఉన్న శెట్టిపల్లి గ్రామానికి చెందిన సి.దామోదర్‌రెడ్డి 2012లో ఏపీపీఎస్‌ఈ (గ్రూప్–2) పరీక్ష వ్రాసి అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ (ఏఎస్‌డబ్ల్యూవో)గా ఉద్యోగానికి ఎంపికై 7-3-2013న రైల్వేకోడూరు ఏఎస్‌డబ్ల్యూవోగా జాయిన్ అయ్యారు. ఆ తర్వాత 1-12-2014న తాడిపత్రికి బదిలీ అయ్యారు. అక్కడ 7 సంవత్సరాల 7 నెలలు పనిచేశారు. ఆ తర్వాత 1-7-2022న అనంతపురం డివిజన్ కు బదిలీ అయ్యారు. అక్కడ పనిచేస్తూనే 1-7-2023 నుండి 10-6- 2025 వరకు కళ్యాణదుర్గం ఏఎస్‌డబ్ల్యూవోగా అదనపు బాధ్యతలు కూడా నిర్వహించారు. ఆయనకు డీఎస్‌డబ్ల్యూవోగా పదోన్నతి కల్పించి అన్నమయ్య జిల్లాకు బదిలీ చేస్తూ ఆ శాఖ డైరెక్టర్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఆయన అనంతపురంలో పనిచేసేటప్పుడు ఒక సారి ఉత్తమ ఏఎస్‌డబ్ల్యూవోగా అవార్డు కూడా అందుకున్నారు. ఆయనకు ఇంకా 22 ఏళ్లు సర్వీసు వుంది.

**ఐదు డివిజన్లకు ఇద్దరే ఏఎస్‌డబ్ల్యూవోలు :** అనంతపురం జిల్లా సోషల్ వెల్ఫేర్‌లో అనంతపురం, తాడిపత్రి, ఉరవకొండ, గుత్తి, కళ్యాణదుర్గం కలిపి ఐదు డివిజన్లు ఉన్నాయి. అందులో ఉరవకొండ, గుత్తి డివిజన్లు ఖాళీగా ఉండ టంతో అనంతపురం ఏఎస్‌డ బ్ల్యూ వోగా పనిచేస్తున్న దామోదర్‌రెడ్డికి గుత్తి, కళ్యాణదుర్గం ఏఎస్‌డబ్ల్యూవోగా పనిచేస్తున్న రామ్మోహన్‌కు ఉరవకొండ ఇన్‌ఛార్జ్ బాధ్యతలు అప్పగించారు. అందులో అనంతపురం ఏఎస్‌డ బ్ల్యూవో డీఎస్‌డ బ్ల్యూవోగా పదోన్నతి పొంది అన్నమయ్య జిల్లాకు బదిలీ అయ్యారు. దీంతో అనంతపురం, గుత్తి డివిజన్లు ఖాళీగా అయ్యాయి. ప్రస్తుతం ఐదు డివిజన్లకు ఇద్దరు ఏఎస్‌డబ్ల్యూవోలు మాత్రమే ఉన్నారు. ప్రస్తుతం ఖాళీగా ఉన్న గుత్తి, అనంతపురం డివిజన్లలో ఒకటి తాడిపత్రి ఏఎస్‌డ బ్ల్యూ వోకు అప్పగించినా ...మరొకటి ఖాళీగానే ఉంటుంది. ఇప్పటికే కళ్యాణదుర్గం ఏఎస్ డబ్ల్యూవో కూడా రెండు డివిజన్ల బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. మరొక డివిజన్ బాధ్యతలు కూడా ఇద్దరిలో ఒకరికి అప్పగిస్తే వారికి పనిభారం పెరిగే అవకా శం వుంది. అలాంటప్పుడు గ్రేడ్–1 వార్డెన్ (బుక్కరా యసముద్రం ఎస్సీ హాస్టల్ వార్డెన్) కూడా త్వరలో ఏఎస్‌డబ్ల్యూవో పదోన్నతి పొంద నున్నారు. రెగ్యులర్ ఏఎస్‌డబ్ల్యూవోలు వచ్చేంత వరకు ఆయనకు ఒక డివిజన్ ఏఎస్‌డబ్ల్యూవో (ఎఫ్ఏసీ) బాధ్యతలు అప్పగిస్తే సరిపోతుంది. అయితే ఉన్నతాధికారులు ఎలాంటి నిర్ణయాలు తీసుకుంటారన్నది వేచి చూడాల్సిందే.



సి.దామోదర్‌రెడ్డి

# చౌక బియ్యం..అంతుతేలని అక్రమం..!

( మొదటి పేజీ తరువాయి ) దాదాపు 154 టన్నుల చౌక బియ్యాన్ని గుంతకల్లులోనిగిడ్డంగికి తరలించారు. ఈ తరలింపు ప్రక్రియను పరిశీలి ంచడానికి వచ్చిన ఏఎస్పీ రోహిత్‌కుమార్ చౌదరి బియ్యం మిల్లులోని బియ్యాన్ని, చౌకబియ్యాన్ని సన్న బియ్యం చేసే మిల్లులోని యంత్రాలను కూడా ఆసాంతం పరిశీలించారు. ఎంత మేరకు చౌక బియ్యం ఉండవ చ్చుని,ఇంత పెద్ద ఎత్తున ఎక్కడైనా అక్రమ చౌక బియ్యం బయట పడ్డాయా, ఎన్ని రోజుల నుంచి ఇలా జరుగుతోందనే చర్చ అధికారుల మధ్యసాగింది. దీనికి పౌరసరఫరాల శాఖ అధికారి స్పందిస్తూ ఇంత పెద్ద ఎత్తున చౌక బియ్యం అక్రమంగా నిల్వ ఉంచడం జిల్లాలోనే మొదటి సారి కావచ్చుని, దాదాపు 300 టన్నులకు పైగా మొత్తం చౌక బియ్యం ఉండ వచ్చుని పేర్కొ న్నారు. పోలీసు సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది మొత్తం మిలు లోనే తిష్టవేసి, మిల్లులోని షెడ్లలో ఉన్న బియ్యాన్ని లెక్కించడం, లారీల్లో లోడు చేయడం లోనే పూర్తిగా నిమగ్నమ య్యారు. వీటిలో సన్న బియ్యం, ఫోర్ట్ ఫ్రైడ్ రైస్ కూడా ఉన్నట్లు, మంగళవారం సాయంత్రానికి గానీ ఈ అక్రమ చౌకబియ్యం లెక్క తేల్చలేమని అధికారులు తెలిపారు.

**::యంత్రాంగానికి తెలియకుండానే ఇంత పెద్ద మంత్రాంగమా..!**

జిల్లాలో ఎక్కడా లేని విధంగా యాడికి మండల కేంద్రంలో ఇంత పెద్ద ఎత్తున అక్రమ చౌక బియ్యం రవాణా సాగుతున్నా అధికారయంత్రాంగానికి తెలియకుండా జరుగుతోందంటే నమ్మశక్యం కాదనే చర్చ సాగుతోంది. విజిలెన్స్, రెవెన్యూ, పోలీసు, ఎస్బీ వంటివిభాగాలు మండల స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు ఉన్నప్పటికీ ఈ అక్రమ చౌకబియ్యం దందా యధేశ్చగా కొనసాగుతోందంటేఆయా శాఖల సిబ్బంది, అధికారుల ప్రమేయం ప్రత్యక్షంగా కొంత, పరోక్షంగా కొంత ఉందనే వాదనలు వినిపిస్తు న్నాయి. పేదలకుచెందాల్సిన చౌక బి య్యం సన్న బియ్యంగా మారు తున్నాయని అధికారులకు తెలిసినా పట్టిం చుకోకపోవడం, ఫిర్యాదులు వచ్చినప్పు డునిక్కచ్చి అధికారులు చొరవ చూపిన ప్పుడు మాత్రమే అడపాదడపా దాడులు జరపడం చూస్తుంటే కొం దరు అధికారులు కూడా కక్కుర్తిపడుతున్నట్లు మండలంలో చర్చ సాగుతోంది. ఈ చౌక బియ్యం పట్టివేతలో మామూళ్లు ముట్టలేదనే కొందరు నాయకుల ప్రమేయం కూడా ఉన్నట్లు ఆరోపణలు వినిపిస్తుండటం గమనార్హం.



తహసీల్దార్ సమక్షంలో మరో లారీకి లోడుచేస్తున్న చౌకబియ్యం



తహసీల్దార్ ప్రతాప్‌రెడ్డి, సీఐ ఈరన్న, సీఎస్‌డీటీ మల్లేష్‌లతో చర్చిస్తున్న ఏఎస్పీ రోహిత్‌కుమార్ చౌదరి.

# పి జి ఆర్ ఎస్ కు 460 అర్జీలు

## ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ప్రజలు అందజేసిన సమస్యల అర్జీల పెండింగ్ లేకుండా వెంటనే పరిష్కరించాలి - ఇంచార్జి జిల్లా కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ.

అనంతపురం కలెక్టరేట్ ఆగస్టు 11 ప్రభాతవార్త

అనంతపురం జిల్లా కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనం నందు సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో భాగంగా జిల్లా లోని వివిధ మండలాల నుంచి వివిధ రకాల సమస్యలతో వచ్చిన అర్జీదారుల చెప్పే సమస్యలు వింటూ వారి నుంచి అర్జీలను స్వీకరించిన ఇంచార్జి జిల్లా కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ.ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ తో పాటుగా అర్జీలను స్వీకరించే కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహార్, జిల్లా రెవెన్యూ అధికారి ఏ.మలోల, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు తిప్పేనాయక్, రామ్మోహన్, మల్లికార్జునుడు, మల్లిఖార్జున రెడ్డి,పౌర సరఫరాల శాఖ డియం.రమేష్ రెడ్డి అర్జీదారుల నుండి అర్జీలను స్వీకరించారు.ఈ సందర్భంగా ఇంచార్జి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, యంపి లు,ఎమ్మెల్సీ లు,ఎమ్మెల్యేలు నుంచి మరియు పిజిఆర్ఎస్ లో ప్రజలు అందజేసిన సమస్యల అర్జీలు పెండింగ్ లేకుండా పరిష్కరం చేయుటకు అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. అర్జీల పరిష్కారంలో ఎలాంటి అలసత్వం ఉండరాదని సంబందితా శాఖల కు వచ్చిన అర్జీలను నిర్ణిత సమయంలో అర్జీలకు పరిష్కారం చూపించాలన్నారు.అర్జీల కు సంబం ధించి అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి పరిశీలించి విచారణ చేసి అర్జీదా రులు సంతృప్తిచెందేలా నిర్ణీత గడువులోపు సమస్యను పరిష్కరించాలన్నారు. పిజిఆర్ఎస్‌లో వివిధ రకాల సమస్యలకు సంబందించి 460 అర్జీలు రావడం జరిగిం ది.ఈ కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్ ఆనంద్, సిపిఓ అశోక్ కుమార్, డిఎం హెచ్ఓ డా.ఈబి. దేవి, జిల్లా సైనిక్ సంక్షేమ శాఖ అధికారి పి.తిమ్మప్ప, హౌసింగ్ పిడి శైలజ, పి డి డిఆర్డీఏ శైలజ, డిటిసి. వీర్రాజు, డివిఈఓ వెంకటరమణ నాయక్, మైన్స్ డిడి ఆదినారాయణ, డ్వామా పిడి సలీమ్ భాష, ఏపీఎంఐపి పిడి రఘునాథరెడ్డి, జిజి హెచ్ సూపరింటెండెంట్ డా.ఆత్మా రావు, డిఈఓ ప్రసాద్ బాబు, ఎన్టీఆర్ వైద్య సేవ జిల్లా కోఆర్డినేటర్ డా.కిరణ్ కుమార్ రెడ్డి, బీసీ వెల్ఫేర్ డిడి కుష్బూ కొఠారి, ఎపిఎస్పిడిసిఎల్ ఎస్ ఈ శేషాద్రిశేఖర్, కలెక్టరేట్ సెక్షన్ల సూపరింటెండెంట్లు యుగే శ్వరిదేవి, వసంతలత, రియాజుద్దీన్, కలెక్టరేట్ ఏవో అలెగ్జాం డర్, పిజిఆర్ ఎస్ తహసీల్దార్ వాణిశ్రీ, జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.



ప్రజల నుండి అర్జీలు స్వీకరిస్తున్న జిల్లా ఇన్చార్జి కలెక్టర్ శివ నారాయణ శర్మ

# అంతా గోప్యమే...గప్ చుప్...!

( మొదటి పేజీ తరువాయి ) ఇంటార్వ్యూలకు 22 మంది అభ్యర్థులను ఆహ్వానించారు.

**ఆరోపణలు ఎదుర్కొంటున్న టీచర్లు ఇంటార్వ్యూలకు :**

.సెక్టోరియల్ పోస్టుల కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులలో 47 మందిని ఇంటార్వ్యూలకు ఎంపిక చేశారు. అందులో ఉరవకొండ మండలం వై.రామాపురం లో పనిచేస్తున్న ఏఎస్ ఇంగ్లీష్ కె.నాగేంద్రరెడ్డి గతంలో అసిస్టెంట్ ఏఎంవో పనిచేస్తున్నప్పుడు పదో తరగతి పరీక్షల సమయంలో స్క్వాడ్‌గా ఉంటూ ముదిగుబ్బ సెంటర్‌లో ఒక బాలిక జేబిలోకి చేతులు పెట్టి తనిఖీ చేశారు. అప్పుడు ఈ ఘటన వార్త ద్వారానే వెలుగులోకి వచ్చింది. అప్పుడు డీఈవో, ప్రస్తుత ఆర్జేడీ అప్పటి ధర్మవరం డీవైఈవో, శ్రీ సత్యసాయి డీఈవో మీనాక్షితో విచారణ చేయించారు. విచారణలో కూడా వాస్తవాలు వెలుగులోకి రావడంతో ఆయనకు గట్టి వార్నింగ్ ఇస్తూ డీఈవో ఉత్తర్వులు జారీ చేశారు. అలాగే అతన్ని మాతృశాఖకు సరెండర్ కూడా చేశారు. అలాగే పెద్దపప్పూరు మండలం వరదాయపల్లి ఎంపీయుపీఎస్‌లో పనిచేస్తున్న టీచర్ పి.ఆంజినేయులు గతంలో డీసీఈబీలో డిప్యూటేషన్ మీద పనిచేస్తున్నప్పుడు ఒక టీచర్‌తో గొడవ పడన ఘటనపై వార్తలో కథనం రావడంతో అప్పటి డీఈవో వరలక్ష్మి విచారణ చేసి అయనతో పాటు మరొక టీచర్‌కు కూడా ఆర్టికల్ ఆఫ్ ఛార్జెస్ ఫ్రేమ్ చేశారు. అంతే కాకుండా ఎస్ఏ పీడీ చల్లా ఓబులేసు కూడా గతంలో ఓ ఘటనలో సస్పెండ్ అయ్యారు. ప్రస్తుతం ఆ కేసు క్లియర్ అయ్యింది. అంతే కాకుండా 55 ఏళ్లు పూర్తి అయిన ఓ టీచర్ కూడా ఇంటార్వ్యూలకు ఎంపిక చేయడం జరిగింది. ఇలా అనేక ఆరోపణలు ఎదుర్కొంటున్న పలువురు టీచర్లు కూడా ఇంటార్వ్యూలకు ఎంపికైన జాబితాలో ఉండటం గమనార్హం. అంతే కాకుండా పలువురు టీచర్లు ఈ పోస్టులు తమకే ఇవ్వాలని వారి వారికి తెలిసిన ప్రజాప్రతి నిధులతో కీలక అధికారులపై ఒత్తిడి చేయిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖలో తీవ్ర చర్చ జరుగుతుంది. అయితే ఇలాంటి పరిస్థితుల్లో ప్రభుత్వ నిబంధనల ప్రకారంగా అర్హులైనా అభ్యర్థులకు న్యాయం జరుగుతుందా? లేదా? అన్నది ఎంపిక జాబితా విడుదల అయిత తర్వాత తెలియనుంది.

# నాణ్యమైన పరిష్కారం చూపండి - జిల్లా కలెక్టర్ టి ఎస్ చేతన్

పుట్టపర్తి(కలెక్టరేట్) , ఆగస్టు11 , ప్రభాతవార్త

జిల్లా నల్లమల నుండి ఎంతో ఆశతో వచ్చే అర్జీదారుల సమస్యలకు నాణ్యమైన పరిష్కారం చూపించాలని జిల్లా కలెక్టర్ టి.ఎస్. చేతన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని ప్రజా సమస్యల పరిష్కార వేదిక సమావేశపుహాల్లో, ప్రజా సమస్యల పరిష్కార కార్యక్రమం జరిగింది.

ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ టి ఎస్ చేతన్ తో పాటు జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రామసుబ్బ య్య, డిపివో సమత హాజరై ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్ మాట్లాడుతూ, ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి, అర్జీదారుడు సంతృప్తిచెందేలా నిర్ణీత గడువు లోపు తప్పనిసరిగా పరిష్క రించాలన్నారు. పెండింగ్ బియాండ్ ఎస్ఎల్ ఏ, రీఓపెనింగ్.. లేకుండా అర్జీదారుడు సంతృప్తి చెందేలా అర్జీలను పరి ష్క రించాలన్నారు. జిల్లా లోని వివిధ ప్రాంతాల నుండి ప్రజ లు భూ సమస్యల పరి ష్కా రం, రేషన్ కార్డులు, ఇంటి పట్టాల మంజూరు, పెన్షన్‌ల మంజూరు తదితర అం శాల తో కూడిన వినతులను సమ ర్పించారు. ఈ కార్యక్రమ ంలో డివిజన్లవారీగా పుట్టపర్తి 89 , పెనుకొండ59, ధర్మవరం55, కదిరి 23 అర్జీలు, మొత్తం 226 అర్జీలను స్వీకరించడం జరిగిందని తెలియ జేశారు.




అర్జీలు స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్

# ఆర్డిటి విషయంలో స్పందించిన జిల్లా ఎమ్మెల్యేలు, ఎంపీలు

( మొదటి పేజీ తరువాయి ) రాష్ట్ర యువ మంత్రి నారా లోకేష్ సూచన మేరకు మొదటి నుంచి ఎంపీలు లావు శ్రీకృష్ణదేవరాయులు, సాన సతీష్ బాబు ఆర్డిటి ముఖ్యులతో కలిసి కేంద్ర ఉన్నతాధికారులను సంప్రదిస్తూ వచ్చారు. అందులో భాగంగా ఎఫ్‌సిఆర్ఏ లైసెన్స్‌కు కొత్తగా దరఖాస్తు చేసుకోవాలని చెప్పడం, ఆ మేరకు ఆర్డిటి దరఖాస్తు చేసుకోవడం జరిగిపోయింది. కేంద్ర ఉన్నతాధికారులు అడిగిన నివేదికలను కూడా ఆర్‌డిటి సంస్థ, జిల్లా అధికారులు నివేదికలు కూడా పంపినట్లు సమాచారం. దరఖాస్తు చేసుకున్నప్పటికీ ఎటు తేల్చకుండా కేంద్ర అధికారులు పెండింగ్‌లో పెట్టారు. దరఖాస్తు చేసుకున్న 90 రోజుల్లో ఏదో ఒకటి తేల్చాల్సి ఉంటుంది. అందులో భాగంగా ఆగస్టు 17వ తేదీలోగా కేంద్ర ప్రభుత్వ సంబంధం ఉన్నదా అధికారులు ఒక నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుంది. అందులో ఇటీవల వార్త దినపత్రిక అన్ని విషయాలు ప్రస్తావిస్తూ ప్రత్యేక కథనాన్ని కూడా ఇచ్చాం. ఆ కథనంలో ఆర్డిటి విషయంలో ఎమ్మెల్యేలు ఢిల్లీకి వెళ్తామన్నారు వెళ్ళేది ఎన్నడు..? దరఖాస్తు చేసుకున్న గడువు పూర్తి అవుతున్నందున ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లో ఎమ్మెల్యేలు, ఎంపీలతో కలిసి ఢిల్లీ కెళ్లి తగిన ప్రయత్నం చేయాల్సిన అవసరం ఉందని ప్రత్యేకంగా వివరించడం జరిగింది.

ఇదే సమయంలో అనంతపురంలో జర్నలిస్టులు కూడా పెద్ద ఎత్తున ప్రదర్శన నిర్వహించి జిల్లా ఎమ్మెల్యేలు, ఎంపీలు ఢిల్లీకి వెళ్లి ఫాలోఅప్ చేయాలని నినాదాలు చేసి జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఉమ్మడి అనంతపురం జిల్లా ఎమ్మెల్యేలు, ఎంపీలు సోమవారం ఢిల్లీకి వెళ్లి కేంద్ర పెద్దలను కలవడం, కేంద్ర పెద్దలు సానుకూలంగా స్పందించడం హర్షించదగిన పరిణామం. త్వరితగతిన కేంద్ర ప్రభుత్వం తగిన నిర్ణయం తీసుకుంటుందని ఆశిద్దాం.



కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడుతో ఉమ్మడి అనంతపురం జిల్లా ఎమ్మెల్యేలు, ఎంపిలు ఢిల్లీలో కలిసిన దృశ్యాలు